సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




శనివారం 18, జనవరి 2025 | 8 పేజీలు

# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి




- ట్రాఫిక్ నియ నిబంధనలు పాటించాలి
- తమ ప్రాణాలు కాపాడుకోండి
- రోడ్డు భద్రత జాతీయ మహోత్సవాల నేపథ్యంలో బైక్ ర్యాలీ
- వాహనదారులకు పిలుపునిచ్చిన ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం ఏ ఎస్ పిలుపుమేరకు భద్రాచలం ఎంవి ఐ సంఘం వెంకట పుల్లయ్య, పట్టణ సి ఐ వై.సంజివరావు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల నేపథ్యంలో100 మోటార్ సైకిల్ తో భద్రాచలం బ్రిడ్జి సెంటర్ వద్ద బైక్ ర్యాలీ నిర్వహించారు. 4వ పేజీలో...



వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు

# ప్రతిఒక్కరూ సహకరించాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు



- వెలుగుమట్ల పార్క్ బౌండరీ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు
- పార్క్ వద్ద ప్లాస్టిక్‌ని బ్యాన్ చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, జనవరి -17: వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళిక ను మంత్రి పరిశీలించి, పార్క్ లో కలెక్టర్, అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,పోబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు. 2వ పేజీలో...

కిష్టరం ప్రజల పాలిట శాపంగా మారిన

# సింగరేణి శైలో బంకర్



- నా చావుకు కారణం సింగరేణి అని సెల్ఫీ వీడియోలో వాపోయిన మృతుడు
- శైలో బంకర్ వల్లన తమ జీవితాలు అర్ధాంతరంగా ముగిస్తున్నాయంటూ ఆరోపించిన మృతుడు
- సింగరేణి నుండి వెలువడుతున్న దుమ్ముతో ప్రాణాలు కోల్పోతున్న అంబేద్కర్ నగర్ వాసులు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: అభివృద్ధి చేస్తామంటూ, అడుగుపెట్టిన సింగరేణి అభివృద్ధి మాటలు పక్కనపెట్టి ఆయువులు తీస్తుంది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నివసిస్తున్న బుర్ర తుకారం (రవీంద్ర) 38సం" గుండె, లివర్, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచాడు. మృతుడు తుకారాం అలియాస్ రవీంద్ర మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర రాజధానిలోని గాంధీ హాస్పిటల్ లో చేరడానికి ముందు తీసుకున్న సెల్ఫీ వీడియో ఇప్పుడు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేయడమే కాకుండా, మనసున్న ప్రతి ఒక్కరిని ప్రశ్నించమని కోరుతుంది. 2వ పేజీలో...

# జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ ప్రారంభం



ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలి : డిఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతారని డిఎస్పీ రెహమాన్ అన్నారు. శుక్రవారం హేమచంద్రాపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ పరేడ్ కార్యక్రమం ప్రారంభమయ్యింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ మాట్లాడారు. 2వ పేజీలో...

సోలార్‌తో బోర్వెల్ పంపు సెట్లకు

# విద్యుత్ సౌకర్యం



- సంవత్సరానికి రెండు పంటలు పండించుకొని జీవనోపాధి
- రైతులను అభినందించిన ఐటిడిఏ పిఓ బి. రాహుల్

3లో

హిడ్మా టీమ్

# కకావికలం

- దక్షిణ బస్తర్‌లో భారీ ఎన్కౌంటర్
- 12 మంది మావోయిస్టులు హతం
- నెత్తురోడిన బీజాపూర్ అడవులు
- ఆయుధ తయారీ సామాగ్రి ధ్వంసం
- వరుస ఎన్కౌంటర్లతో అట్టుడుకుతున్న బీజాపూర్ జిల్లా



చర్ల, సూర్య (మేజర్ న్యూస్): మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఎల్జిఎ ఒకటవ బెటాలియన్ కకావికలమైనట్టు తెలుస్తోంది. ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది హిడ్మా టీమ్ కు చెందిన మావోయిస్టులు హతమయ్యారు. ఊసూరు బ్లాక్ లోని పూజారి కాంకేర్, బాసగూడ, ఊసూరు మధ్యగల ప్రాంతంలో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో సమావేశమయ్యారనే సమాచారం మేరకు 2లో

# కిష్టరం ప్రజల పాలిట శాపంగా మారిన సింగరేణి శైలో బంకర్





మొదటి పేజీ తరువాయి

తన చావుకు పూర్తి బాధ్యత తమ కాలనీ ముందు సింగరేణి వారు నిర్మించిన సైలో బంకర్ నుండి వెలువడే దుమారమేనని, ఆ సైలో బంకర్ ను అక్కడ నుంచి తొలగించి తమ కాలనీవాసులకు అధికారులు న్యాయం చేయాలని వేడుకోవడం ప్రతి ఒక్కరి మనసులను కలచి వేస్తుంది. మా కాలనీని మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని , ప్రాణాలు కోల్పోకుండా కాపాడాలంటూ మాట్లాడిన మాటలు వింటున్న కాలనీవాసులు కంటతడి పెడుతున్నారు. మృతుడు తుకారాంకు అంగవైకల్యం కలిగిన భార్య, ఇద్దరు చిన్న పిల్లలున్నారు. చిన్న వయసులోనే తండ్రిని దూరం చేసుకున్న చిన్నారులు, బంగారు భవిష్యత్తు ఉన్న భర్త అర్ధాంతరంగా తనువు చాలించడంతో దివ్యాంగురాలైన భార్య పరిస్థితి ఏమిటనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అంబేద్కర్ నగర్ కాలనీలో వందల మరణాలు సైలో బంకర్ వల్లన కలుగుతున్నా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదల ప్రాణాలు పిట్టల్లా రాలుతున్న అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేకపోవడం, అభివృద్ధి పేరుతో అడుగుపెట్టి కోట్లు కూడా పెట్టుకుంటున్న సింగరేణి, మృతి చెందిన కుటుంబాలకు కనీసం నష్టపరిహారం కూడా చెల్లించకపోవడం వారి యొక్క గర్వానికి నిదర్శనంగా కనిపిస్తుంది. నల్ల బంగారం తీస్తామంటూ వచ్చిన సింగరేణి తమ కుటుంబాల్లో బంగారాలను దూరం చేస్తుందని కాలనీవాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు అంబేద్కర్ కాలనీవాసులకు పునరావాసం కల్పించి చనిపోయిన మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించి అన్యాయం చేయాలని లేని పక్షంలో సింగరేణి యాజమాన్యానికి ప్రతిఘటన తప్పదని హెచ్చరిస్తున్నారు.

## వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి













మొదటి పేజీ తరువాయి

ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్‌ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాలు ఉండటం మన సంపదని, జిల్లా కలెక్టర్, డి.ఎఫ్.ఓ మంచి కార్యక్రమాలు తీసుకుంటు ముందు కెళు న్నారని, కష్టపడి, మనస్సు పెట్టే అధికారులు ఉన్నప్పుడూ, వీరికి సహకరిస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్కుకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కొంత మంది అనాలోచితంగా తమ భూమి సెంటు, గజం పోతుందని ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం ఉన్న భూమి విలువ కంటే రోడ్డు వేసిన తర్వాత 10 రెట్లు పెరుగుతుందని అన్నారు. రోడ్డు బాగుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని, ఇక్కడ క్యాంటీన్ లో కూడా చిరు ధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను పెట్టాలని, స్వశక్తి మహిళా సంఘాలచే స్టాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ సంబంధించిన భూమి బౌండరీ ఫెన్సింగ్ చేయాలని అన్నారు. ఫెన్సింగ్ లోపల చుట్టూ రోడ్లు, చెక్ డ్యాంలో నీరు అందుబాటులో ఉండాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పాత్రికేయులు కూడా సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, గత రెండు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్బన్ పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరానికి పది నిమిషాల దూరంలో 500 ఎకరాలలో పార్క్ ఉండటం అదృష్టమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్‌లు ఉపయోగమని అన్నారు. ప్రతి రోజు ప్రస్తుతం వేయి మంది వరకూ సందర్శకులు వస్తున్నారని, పిల్లలకు అడ్వెంచర్ గేమ్స్ మరిన్ని మౌళిక వసతులు కల్పిస్తే భవిష్యత్తులో రోజుకు 2 వేల నుంచి 3 వేల మంది, వారాంతాలలో 6 వేల వరకూ సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, దీనికి వల్ల స్థానిక ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని సందేశం ఉగాది, సంక్రాంతి, బతుకమ్మ వంటి పండుగల ద్వారా మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, 1977 లో 546 ఎకరాలకు అర్బన్ పార్క్ నోటిఫికేషన్ జరిగిందని అనంతరం భూ పోరాటంలో భాగంగా చాలా వరకు భూమి కోల్పోయామని, 2016లో మంత్రివర్యుల హయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాయింట్ సర్వే చేసి, దాదాపు 250 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత సంవత్సరం నుంచి మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేస్తూ టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నుంచి 3 కోట్లు మంజూరు చేసి ఇక్కడ బోటింగ్, సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కోటి 28 లక్షల హరిత నిధి నుంచి పార్కుకు మంజూరు అయ్యాయని, ఇక్కడ జింకల పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వారంలో 5 నుంచి 6 పాఠశాలల నుంచి విద్యార్థులు సందర్శనకు వస్తున్నారని అన్నారు. గతంలో నెలకు 50 నుంచి 60 వేల ఆదాయం వస్తే ప్రస్తుతం నెలకు 2 లక్షలకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. పార్క్ వద్ద సోలార్ పార్కింగ్ ఏర్పాటు చేశామని, యోగా షెడ్ వద్ద కూడా రూఫ్ పై సోలార్ ప్యానేల్ ఏర్పాటు చేశామని అన్నారు. పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నివారణ ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, శిక్షణ ఐపీఎస్ రుత్విక్ సాయి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# హిడ్మా టీమ్ కకాలవికలం

మొదటి పేజీ తరువాయి





బీజాపూర్ గంటివాడ సుకుమార్ జిల్లాల డిఆర్జి బలగాలు, ఎస్ టి ఎఫ్, కోబ్రా 204, 205,206,209,210, సిఆర్పిఎఫ్ 229 బెటాలియన్లకు చెందిన జవానులు ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా భద్రతాఫలకాలను చూసిన మావోయిస్టులు ఎదురుకాల్పులు ప్రారంభించడంతో భద్రత బలగాలు దీటుగా స్పందించి తాము కూడా కాల్పులు ప్రారంభించారు. ఈ ఎదురు కలుపులో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటన స్థలంలో మావోయిస్టులు ఆయుధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తున్న లేత్ మిషన్, టూల్ మేకింగ్ మిషనరీ తదితర సామాగ్రిని భద్రతా బలగాలు ధ్వంసం చేశారు. ఎన్కౌంటర్ అనంతరం సంఘటనా స్థలంలో రెండు 303 రైఫిల్స్ , ఒక 315 బోర్ రైఫిల్, మిగతా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా మావోయిస్టులు పోలీసులపై కాల్పులు జరుపుతూ సమీపంలోని హెూటల్లోకి పారిపోయినట్లుగా సమాచారం. మృతదేహాలను బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. ఎన్కౌంటర్లో పాల్గొన్న సైనికులను ఛత్తీస్గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ అభినందించారు.కాగా గెరిల్లా దాడుల వ్యూహకర్త మడవి హిడ్మాను టార్గెట్ చేస్తూ బీజాపూర్ జిల్లాలో ఎన్కౌంటర్ల పరంపర కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యకాలంలోనే బీజాపూర్ జిల్లాలో పలు కొత్త క్యాంపులను ఏర్పాటు చేశారు. మావోయిస్టులకు పట్టున్న దక్షిణ బస్తర్ డివిజన్లో వరుస ఎకౌంటర్లు జరుగుతుండడంతో మావోయిస్టు పార్టీ కకావికలమవుతుందని చెప్పవచ్చు. అయితే ఈ ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం తెలంగాణా సరిహద్దుకు అతి సమీపంలో ఉండడంతో తెలంగాణాకు చెందిన అగ్రనేతలు కూడా ఎన్కౌంటర్లో హతమయ్యారనే ఊహాగానాలు వెల్లువెత్తినప్పటికీ మృతదేహాల ఫోటోలు మీడియాకు విడుదల చేసిన తర్వాత ఆ ప్రచారం అబద్ధమని తేలింది. 2025వ సంవత్సరంలో మొదటి నెలలో ఇప్పటి వరకూ జరిగిన ఎన్కౌంటర్ లలో 25 మంది మావోయిస్టులు మృతి చెందడం మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బగానే విశ్లేషకులు భావిస్తున్నారు.

## జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి



శుక్రవారం నుండి 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమంలో పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను ఏఆర్ సిబ్బందికి అందించనున్నారని, పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతారని అన్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ చాలా కీలకమని, అందుకు అనుగుణంగా అందరూ బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు. పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణలో పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా సర్వే పరిశీలించిన తహశీల్దార్..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు చేపడుతున్న రైతు భరోసా సర్వే కార్యక్రమాన్ని తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి అనుకూలమైన భూములు వ్యవసాయానికి అనుకూలం కాని భూములను సర్వే పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. గతంలో వ్యవసాయం చేసి ప్రస్తుతం కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తున్న భూములను గుర్తించాలని తెలిపారు. త్వరగాతిగా సర్వే పూర్తి చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష, ఏఈఓ , రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటింటి సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని జమేదార్ బంజర గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకుడు, సేవ రత్న అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలుపరచుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు ఈ క్రమంలోనే. రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు లాంటి కార్యక్రమాలను అమలుపరిచి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గిరిజన సహకార సంఘం అధ్యక్షులు మడకం రాజేష్ తదితరులు ఉన్నారు..



## సర్వేను పరిశీలించిన అధికారులు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)–** మండలంలోని 10 పంచాయతీ గ్రామాల్లో అధికారులు చేస్తున్న సర్వేను శుక్రవారం తహశీల్దార్ దోమలు జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ షాబ్నా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన సర్వే జాబితా పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. సర్వే 19 తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. సర్వే కి సంబంధించి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, , ఉపాధి హామీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## భూ సర్వే పైలట్ ప్రాజెక్ట్‌గా పాపకొల్లు రెవిన్యూ గ్రామం

### తమ గ్రామాన్ని ఎంపిక చేయడం పట్ల రైతుల హర్షం

### వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్ ద్వారా చేపట్టనున్న భూ సర్వే ప్రక్రియలో పైలట్ ప్రాజెక్టుగా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంలోని పాపకొల్లు రెవిన్యూ గ్రామాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎంపిక చేశారు.తమ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ రైతాంగం గ్రామ కూడలిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.గ్రామస్తులు మాట్లాడుతూ తరాలుగా ఉన్న నాటి భూములకు పట్టాలు లేక,హక్కులు పొందలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని,భూమికి సంబందించిన పట్టాలు లేక తమ ప్రాంత రైతాంగం అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు.ఇన్నేళ్ల అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో తమ ప్రాంతం భూ సర్వేకు నోచుకుందని పాపకొల్లు రైతులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రోకటి సురేష్,రామిశెట్టి రాంబాబు,పాపిన్ని జనార్ధన్,తాలూరి అచ్చయ్య,పాపకొల్లు పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.





### రెండో వార్డులో ప్రైమరీ హెల్త్ కేర్ ఆస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు రెండో వార్డు 24 ఏరియా కు సంబంధించి ప్రజలకు ఆరోగ్య వైద్యాన్ని అందించేందుకు రెండో వార్డులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న హెల్త్ ప్రైమరీ కేర్ ఆస్పత్రి భవనాన్ని ఇక్కడ నిర్మిస్తే మూడు నాలుగు ప్రాంతాలకు కేంద్రంగా ఉంటుందని భావించి రెండో వార్డులోని స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ,రెండో వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఏం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం దయాకర్ తదితరులు ఉన్నారు.



## ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తొలి ప్రాధాన్యత

### జిల్లా అడిషనల్ కలెక్టర్ డి. వేణుగోపాల్



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,ఇందిరమ్మ అభయహస్తం వంటి పథకాలు మంజూరు అవుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ అభయ హస్తం" వంటి పథకాలు అమలు లో భాగంగా సోంపల్లి, లక్ష్మీపురం గ్రామంలో ఫీల్డ్ వెరిఫికేషన్ పక్రియలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారుల జాబితా పై సర్వే జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ముందుగా ఈ ప్రభుత్వ పథకాలు మం జూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల ప్రజాపాలనల్లో దరఖాస్తు లబ్ధిదారులు చేసుకున్నప్పటికీ నమోదు కాని అంశాలపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా అవగాహన లోపం వల్ల కొంతమంది లబ్ధిదారులు ప్రజాపాలనల్లో ధరఖాస్తులు సైతం చేసుకొని అంశంపై కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియని ఆయన తెలిపారు. ప్రజలు ఎవరూ అధైర్య పడవద్దని, అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా అన్ని పథకాలు మంజూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు సైతం సర్వే నిర్వహించే సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా చేయాలని ఆయన సూచించారు. సోంపల్లి,లక్ష్మీపురం గ్రామాలలోని లబ్ధిదారులైన బింగి నవ్య, నడిపింటి కస్తూరి లను వివరాలను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో మండల స్పెషల్ ఆఫీసర్, బూర్గంపాడు తహశీల్దార్ ఎండి ముజాహిద్ , ఎంపీడీవో జామలా రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, ఏఈ ఓ నాగ వైష్ణవి, ఆర్. ఐ. నర్సింహా రావు, సోంపల్లి సెక్రటరీ వెంకటేష్, గ్రామ పెద్దలు బోరం సంపత్ , పండగ రాములు నడిపిన నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

మొదటి పేజీ తరువాయి




అనంతరం భద్రాచలం బ్రిడ్జి నుండి వయా చర్ల రోడ్డు హొండా షోరూం వరకు వెళ్లి అక్కడ నుండి కూనవరం రోడ్డు సీఆర్పిఎఫ్ క్యాంపు వద్ద కు చేరుకొనితిరిగి అంబేద్కర్ సెంటర్ మీదుగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు హెల్మెట్లు ధరించి భారీ ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం వి ఐ సంగం వెంకట పుల్లయ్యమాట్లాడుతూ, ప్రతిఒక వాహనదారుడు ట్రాఫిక్ నియా నిబంధనలు తప్పకుండ పాటించాలని, హెల్మెట్ ధరించి తమ ప్రాణాలుకాపాడుకోవాలని, పిల్ల పాపలు కుటుంబాలతో సంతోషంగా జీవించాలని పిలుపునిచ్చారు.. అంబేద్కర్ సెంటర్లో వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించారు. వాహనదారులు ఇంటి నుండి బయటకు వెళ్ళింది మొదలు తిరిగి ఇంటికి వచ్చేంతవరకు తమ కోసం కుటుంబ సభ్యులు వేయికళ్లతో ఎదురుచూస్తుంటారని అన్నారు.. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వాహనదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు.. నడిపే ప్రతి ఒక వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నియ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తు హెల్మెట్ ధరించి వాహనాలను నడుపుతే సురక్షితముగా తమ గమ్య స్థానాలకు చేరుకుంటామనిఅయన సూచించారు.. మద్యపానము, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉంటూ వృత్తినే దైవంగా భావిస్తూ డ్రైవర్లు ముందుకు సాగాలన్నారు.. ప్రయాణికులు ఎంతో నమ్మకంతో ఆటో లలో ప్రయాణం చేస్తుంటారని ప్రయాణకులను సురక్షితముగా వారి గమ్యస్థానానికి వారిని చేర్చాలని, ఆటో డ్రైవర్లు అంటే నమ్మకం కలిగించుకోవాలని, అయన సూచించారు.. కేవలం రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. కొన్ని సందర్భాలలో మన వాహనాలను మనము సక్రమంగా నడుపుతున్నప్పటికీ కొందరు వేగంగా వచ్చి ఢీకొంటూ ఉంటారని, అటువంటి వారిపట్ల అప్రమత్తంగా మెలుకువ కలిగి ఉండాలని, ఆయన తెలిపారు.. కొంతమంది ఎన్నో ఏళ్లుగా డ్రైవర్ వృత్తినే నమ్ముకుంటూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తూ జీవనం సాగిస్తున్నారని, అలాంటి వారిని వాహనం నడుపుతున్న ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు తాగాలని ఆయన తెలియచేశారు .ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, ఎంవిఐ వెంకట పుల్లయ్య, భద్రాచలం పట్టణ సీఐ వై, సంజీవరావు,భద్రాచలం పట్టణట్రాఫిక్ ఎస్ ఐ మధుప్రసాద్, భద్రాచలం టౌన్ ఎస్ ఐ విజయలక్ష్మి, ఫైర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , ట్రాఫిక్ సిబ్బంది,టౌన్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది,ఫారెస్ట్ సిబ్బంది ఆర్ టి సి డి ఎం, సిబ్బంది పట్టణ యువత పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ గెలుపుకు కాంగ్రెస్ నాయకులు కష్టపడి పని చేయాలి



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 31న సారపాక లోని ఐటిసి కర్మాగారంలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ గెలుపుకు కాంగ్రెస్‌ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మైదానంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. ఐటీసీ ఎన్నికల్లో ఈసారి తప్పకుండా ఐఎన్‌టియుసి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య ల ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల నుంచి సూచనలు, సలహాలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఐఎన్టీయూసీ గెలుపుకు పని చేయకుండా వ్యతిరేకంగా పనిచేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టీ యూసి వేరువేరు కాదని, పార్టీ నిబంధనల మేరకు అందరూ కట్టుబడి ఉండాలని సమావేశం లో తీర్మానించారు. ఈ సందర్భంగా ఐఎన్టీ యూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈనెల 31న సారపాక ఐటీసీ కర్మాగారంలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ప్రతిష్టాత్మక ఎన్నికల్లో ఐఎన్టీయూసీ గెలుపుకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇప్పటి వరకుఇప్పటివరకు జరిగిన 13 గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి ఏడుసార్లు ఐటిసిలో విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఈసారిఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాంటి విభేదాలు లేకుండా సమిష్టిగా పని చేస్తే విజయం తథ్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ ఐఎన్టీయూసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, అధ్యక్షులు గోనే రామారావు, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్, ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ భజన్ సతీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు బెల్లంకొండ రామారావు, సుధా కర్ రెడ్డి, నాయకులు మైహిముద్ ఖాన్,ఇంగువ రమేష్, బిజ్జెం వెంకటేశ్వర రెడ్డి, బూర్గంపాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందా నాగరాజు, దాసరి సాంబయ్య, వారాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర బిఆర్ఎస్ కార్పొరేటర్లతో మాజీ మంత్రి పువ్వాడ సమావేశం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిర్వహించిన కార్పొరేటర్ల సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ గా కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా షేక్ మక్బూల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్పొరేటర్లు..ఫ్లోర్ లీడర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ను అభినందించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులుగా పాలకవర్గ సమావేశంలో ప్రజా సమస్యలకై పోరాడాలని పాలకవర్గ సమావేశంలో ప్రతిపక్ష పాత్ర పోషించి నగర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ పటిష్టకు పాటుపడాలని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన నేను అందుబాటులో ఉంటానని ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని అందరు ధైర్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుపరచని చేతకాని ప్రభుత్వం అని ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారం అనుభవిస్తూ ఎంజాయ్ చేస్తుందని అన్నారు.ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించక ఆరు నెలలు దాటింది,నగర సమస్యలు పట్టించుకునే



నాథుడే లేడు.శానిటేషన్,వీది లైట్లు,నగర శుభ్రత అనేది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పట్టించుకున్న వారు లేరు.మంత్రులు వచ్చి రివ్యూ మీటింగ్ లు పెట్టడమే కానీ అమలుపరిచే దాఖలాలు లేవు.వార్డులకు అభివృద్ధి నిధులు ఈ రోజు వరకు కేటాయించలేదు. ఇంటి ఇంటికి చెత్త సేకరించే ఆటోలు సైతం మూలనపడ్డాయి .కార్పొరేటర్లు అనే ప్రోటోకాల్ సైతం పాటించడం లేదని అన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ,సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలనా దక్షత నేటికీ ఆదర్శం:ఆర్జేసి కృష్ణ







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలుగు జాతి గర్వించదగ్గ మహా స్మృత వ్యక్తి శ్రీకృష్ణ దేవరాయలు అని,ఆయన పరిపాలనా దక్షత నేటికీ ఆదర్శనీయమని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కొనియాడారు.శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా మున్నూరుకాపు సంక్షేమ సంఘం అడహక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమానికి కృష్ణ అతిథి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి కి ఎనలేని సేవ చేసిన వ్యక్తి శ్రీ కృష్ణ దేవరాయలు అని పేర్కొన్నారు.ఆయన పరిపాలనా దక్షుడని తెలిపారు. రాయల వారి పరిపాలనా ఆదర్శనీయమని వెల్లడించారు.రాయల వారి పెద్ద విగ్రహాన్ని ఖమ్మం లో ఏర్పాటు చేయాలి అని కోరారు.ఆయన స్ఫూర్తి తో మున్నూరు కాపులు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు కొత్తా సీతారాములు ,శ్రీ హరి,నాసరయ్య, నరేందర్ రాపర్తి రాజా,మాటేటి రవి , నరేష్ మోహన్ నాయుడు,జీవీవీఎల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న వాల్ పెయింటింగ్స్







**సూర్య ప్రతినిధి ఖమ్మం**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నందు నగర సుందరీకరణ లో భాగంగా వివిధ ప్రాంతాల్లో గోడల మీద అందమైన చిత్రాలు వేయించారు. బ్యాంక్ కాలనీ, కరెంట్ ఆఫీస్ లైన్ వాల్, రాపర్తి నగర్ ఫ్లైఓవర్ , మినిస్టర్స్ క్యాంప్ ఆఫీస్ రోడ్డు వాల్, తదితర ప్రాంతాల్లో వేయించిన చిత్రాలు పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయని పలువురు కొనియడుతున్నారు

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన పసుమర్తి



**కల్లూరు, జనవరి 17 (సూర్య న్యూస్):**
ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలోనూ, సమాజంలో జరుగుతున్న సమకాలిక వాస్తవా లను సేకరించి, వార్తపరంగా ప్రచురించడంలో సూర్య దినపత్రిక ది ప్రత్యేకమైన శైలి అని ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు అన్నారు. శుక్రవారం కల్లూరు లో నూతన సంవత్సరం 2025 సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకి, ప్రజలకి వారధిగా వార్తా పత్రికలు పనిచేయాలని సూచించారు.సూర్య సేకరించే వార్తలతో ప్రజలకు పత్రికలపై నమ్మకం కలుగుతుందని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జర్నలిస్టులు పనిచేయాలని కోరారు. సుదీర్ఘ కాలంగా ప్రజలకు మానవతా దృక్పథమైన వార్తలు అందించి ప్రజలకు చేరువైన సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని కోరుతున్నట్లు తెలిపారు. ఎప్పుడైతే నిస్వార్ధంగా పనిచేస్తామో ప్రజలు తప్పక ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుముల రాము, కుంచాల గురవయ్య, కనకపూడి జయరాజు,యూసుఫ్,గంధం వీరబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగు చేయని భూములు సర్వే: వైరాతహసీల్దార్ శ్రీనివాసరావు



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**
రైతు భరోసా పథకం అమల్లో భాగంగా 16- 01-25 నుండి 20-01-25 వరకు వ్యవసాయ యోగ్యం కాని భూములను క్షేత్రస్థాయిలో సర్వే చేయడం జరుగుతా ఉంది.ఇందులో భాగంగా ప్రధానంగా రోడ్లు భవనాలు వెంచర్లు లేఅవుట్లు గృహాలు పెట్రోల్ పంపు ఇటుక పట్టీలు గ్రీన్ ఫీల్డ్ అమరావతి హైవే కింద సాగుకు అనుకూలంగా లేని పనికిరాని భూములను సర్వే చేసి రైతు భరోసా పథకం నందు అనర్హంగా గుర్తించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవరం పాలడుగు, మేడిబండ రెవెన్యూ గ్రామాల్లో ఉన్నటువంటి భూములను సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాహ సిల్దార్ శ్రీనివాసరావు. మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజు ఖాన్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆలూరు వాసంతి. మేడ రాజేష్,ఇనస్పెక్టర్లు వెంకటేశ్వర్లు,శ్రీకాంత్ సర్వేయర్ లక్ష్మీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైరా పట్టణంలో పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలి

## -భూక్యా వీరభద్రం



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**
వైరా పట్టణ పరిధిలో ఉన్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపచేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో సిపిఎం బృందం పర్యటించింది. పేదలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెక్కల మీద బతికే పేదలకు తప్పనిసరిగా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు అందించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పేదలకు ఉపాధి హామీ పనులు లేక ఇతర గ్రామాలకు రోజువారిగా కూలి పనికి వెళ్తున్నామని పేద మహిళలు ఆదుకోకపోతే ఎలా అని ఆందోళన వ్యక్తం చేశారు. చాలామందికి ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్నామని, ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ప్రభుత్వం అందించే విధంగా కృషి చేయాలని లేని పక్షంలో ఆందోళనకు సిద్ధమవుతావని మహిళలు తెలిపినట్లు వారు అన్నారు. పర్యటనలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్ బ్రాహ్మణపల్లి శాఖ కార్యదర్శి పగిడిపల్లి సాంబశివరావు,యల్లమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి ....





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ ...**
కూసుమంచి లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తవసి విజయ్ (25)అనే యువకుడు క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయాడు. స్థానిక యువకులు క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండగా ఆటలో పాల్గొన్న తవసి విజయ్ (25)తలైవా రెండు ఓవర్లు బ్యాటింగ్ చేశాడు. మూడో ఓవర్లో మొదటి బంతికి అవుట్ కావడంతో ఆటలో ఎప్పుడు ముందుండే వ్యక్తి కావడంతో మనస్థాపానికి గురయ్యాడు. వెంటనే బ్యాట్ కింద పడేసి కుప్పకూలిపోయాడు. తోటి క్రీడాకారులు హుటాహుటిగా కూసుమంచి లోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పరిశీలించిన వైద్యులు ఖమ్మం తీసుకువెళ్లాలని సూచించారు. అయితే విజయ్ తైలవాను ఖమ్మం తీసుకువెళ్లగా.. పరీక్షలు చేసిన డాక్టర్లు విజయ్ తలైవా గుండెపోటుతో అప్పటికే అతను చనిపోయినట్లు నిర్ధారించారు. విజయ్ మరణంతో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో ఉన్నారు.అప్పటి వరకు హుషారుగా పని చేస్తూ..అందరితో కలివిడిగా గడిపిన విజయ్ ఒక్కసారిగా కుప్పకూలి మరణించడంతో విజయ్ తలైవా ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా సడన్ గా చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడంతో గ్రామస్తులు, అతని స్నేహితులు ఈ ఘటనను జీర్ణించుకోలేకపోతున్నారు.

# ఆత్మీయతకు ప్రతీక "కిన్నెర కుటుంబం

**-గొప్పగా కిన్నెర కుటుంబాల ఆత్మీయ కలయిక**
**-నాలుగు తరాలు ఒకేచోట కలిసిన వేళ**
**-కిన్నెర ఉద్యోగులు, మేధావులకు ఘన సన్మానం**
**-ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 2000 మంది హాజరు**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఆత్మీయతకు ప్రతీక "కిన్నెర కుటుంబం". 2 వేల మందితో కిన్నెర కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం ఖమ్మంలో ఘనంగా జరిగింది. ఖమ్మం నగరంలోని సూర్యదేవర ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కిన్నెర కుటుంబాలు నాలుగు తరాల వారు సుమారుగా 2000 మందితో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కిన్నెర కుటుంబ ఆత్మీయ సమ్మేళన కమిటీ అధ్యక్షులు కిన్నెర ప్రసాద్, ఉపాధ్యక్షులు కిన్నెర కుటుంబరావు, గౌరవ సలహాదారులు ఏఎస్ఐ కిన్నెర వెంకటేశ్వర్లు, కండక్టర్ కిన్నెర ఆనంద్, వెటర్నరీ డాక్టర్ కిన్నెర వెంకటేశ్వరరావు లతో పాటు కిన్నెర కుటుంబ సభ్యులు కిన్నెర కుటుంబ పేరుతో ఉన్న వారందరినీ ఒక వేదిక మీదికి తీసుకురావ డానికి వారి కృషి ఎంతో అభినందనీయం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కిన్నెర కుటుంబాలలో విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక పరమైన విధానాలలో ఐకమత్యంతో ముందుకు సాగాలని, అందరూ సహకరించాలని కోరారు. కిన్నెర కుటుంబాలలోని ఉద్యోగులు, డాక్టర్లు, విద్యలో రాణిస్తున్న విద్యార్థులు, ముందుతరాల వృద్ధులను ఘనంగా ఆత్మీయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కొణిజర్ల కిన్నెర కుటుంబాల వారు కోలాట నృత్యాలతో అలరించారు. అలాగే గాయకులు వారి పాటలతో అందరిని మైమరిపించారు. కిన్నెర కుటుంబ సభ్యులు ఒకేచోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. నాలుగు తరాల వారు ఒకే ఇంటి పేరుతో ఉన్న కిన్నెర ఆత్మీయ సమ్మేళనాన్ని ఏకాభిప్రాయంతో మంచి కార్యక్రమని అభినందించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కర్ర సాముతో అలరించారు. కిన్నెర ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన సభ్యులను ప్రతి ఒక్కరూ అభినందించారు. కళాకారులు పమ్మి రవి బృందం, ఓం బొమ్మెర ముత్యం, పాగి వెంకన్న, గోవింద గురవయ్య, పి. వీరబాబు లు వారి పాటలతో ఎంతో అలరింపజేశారు. ముఖ్య అతిథులుగా కిన్నెర కుటుంబానికి చెందిన అల్లుళ్ళు బొమ్మెర రామ్మూర్తి, కొత్తపల్లి గురు ప్రసాద్ లు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర ఆత్మీయ సమ్మేళనం కమిటీ సభ్యులు కుటుంబరావు, నాగేశ్వరరావు, రాము, ఆర్టీసీ ఆనందరావు, రమేష్, శ్రీనివాసరావు, ఏనుకూరు కుటుంబ సభ్యులు కిన్నెర రాములు, రాంబాబు, పాపారావు, మహిళా ప్రతినిధులు కరుణ, విజయ, ఝాన్సీ, రమాదేవి పాల్గొన్నారు.

# నవోదయ ఎంట్రెన్స్‌కు సర్వం సిద్ధం

**- నవోదయ ప్రవేశపరీక్ష మధిర మెయిన్ రోడ్ లోని టీ వీఎం హై స్కూల్ నందు జరుగును.**
**-మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్**



**మధిర, సూర్యా మేజర్ న్యూస్:**
జవహర్ నవోదయ విద్యాసంస్థలలో ప్రవేశం కొరకు జరిగే ప్రవేశ పరీక్ష నేడు మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తునట్లు, పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మధిర మెయిన్ రోడ్ లోని టీవీఎం హై స్కూల్ నందు ఈ ప్రవేశ పరీక్ష జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 139 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం నుండి, 16 మంది విద్యార్థులు తెలుగు మీడియం నుండి మొత్తం 155 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థుల జారీ చేయబడిన హాల్ టికెట్ నందు పరీక్ష సెంటర్ టివిఎం గర్ల్స్ హై స్కూల్ గా ఉన్నప్పటికీ మధిర మెయిన్ రోడ్ లోని టీవీఎం ఉన్నత పాఠశాలలో మాత్రమే పరీక్షా కేంద్రం ఉన్నది కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు సకాలంలో టీవీ పాఠశాలకు తమ పిల్లలను హాజర య్యేటట్లు చూడాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే ప్రతి విద్యార్థి అడ్మిట్ కార్డు తో పాటు వారి వారి ఆధార్ కార్డులు తీసుకుని రావలసిందిగా సూచించారు. శనివారం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎట్టిపరిస్థితుల్లో 11:30 గం. తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదు కావున ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

# పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ కదారు విజయభాస్కరరెడ్డి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం జిల్లాలోప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతగా నిలుస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కదారు విజయభాస్కరరెడ్డి అన్నారు.శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్మికశాఖ కార్యాలయంలో భీఫార్మసీ చదువుతున్న నిరుపేద విద్యార్థిని ఈడబోయిన ఇందు కు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవై వేల రూపాయల చెక్కు, జ్ఞాపిక ట్రస్ట్ ఫౌండర్ , ఛైర్మన్ పరిశపుల్లయ్య తో కలసి కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కరరెడ్డి అందజేశారు.ఖమ్మం నగరం లోని పాండురంగాపురం ప్రాంతానికి చెందిన ఈడబోయిన వెంకన్న, అంజమ్మ రోజు కూలీతో జీవిస్తుండగా, చిన్న కుమార్తె అయిన ఇందు ఖమ్మం లోని ప్రైవేట్ కళాశాలలో భీఫార్మసీ చదివించటానికి ఆర్థికంగా సతమతమౌ తున్నారు.ఈ విషయాన్ని ప్రాంతానికి చెందిన పెన్షనర్ స్వర్గం పుల్లయ్య విద్యార్థిని ఇందు కు ఆర్థిక చేయూత అందించమని చేసిన అభ్యర్థన మేరకు చేయూత అందించినట్లు పరిశసీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నతవిద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణ తో పూర్తిచేసి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా, చేయూతగా నిలవాలని విజయభాస్కరరెడ్డి కోరారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం, బొగ్గరపుమధు,గొందేలమురళీకృష్ణ , పెన్షనర్లు పుల్లయ్య, రామకృష్ణారావు విద్యార్థిని తల్లి ఈడబోయిన అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
తుమ్మలపల్లి విద్యుత్ ఉప కేంద్రంలో శనివారం విద్యుత్ కి అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఏఈ రవితేజ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 33/11 కె.వి తుమ్మలపల్లి ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా తుమ్మలపల్లి, పాత కుప్పెనకుంట్ల, గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ పెనుబల్లి ఏఈ రవితేజ విజ్ఞప్తి చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**-ఎంపీడీవో సరస్వతికి వినతి పత్రం అందజేసిన వైరా మండల కార్మికుల సంఘం**



**వైరా టౌన్(సూర్యన్యూస్):-**
మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల ఎంపీడీవో సరస్వతి, ఎంపీవో జోష్నాదేవికి మండల పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నారని,వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని,మల్టీ పర్పస్ విధానం రద్దుచేసి కారోబార్,బిల్ కలెక్టర్ గా సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పంచాయతీ సిబ్బందికి 5 లక్షల ప్రమాద బీమాను ప్రభుత్వమే చేయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఆయన వెంట పంచాయతి కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు తేళ్లూరి రాజేష్, పంప్ ఆపరేటర్ ముక్కా రాంబాబు పాల్గొన్నారు.

## డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సంగెపు గోపి





**కల్లూరు జనవరి 17 (సూర్య న్యూస్):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా డాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో డాన్సర్స్ అసోసియేషన్ యూనియన్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో కల్లూరు మండల డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సంగెపు గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల ఆర్యే, ట్రెజరరీగా మాతిపోగు రమేష్, ప్రచార కార్యదర్శిగా మేడి నాగబాబు, కార్యవర్గ సభ్యులుగా ఖమ్మంపాటి చందు, సాయి, అభయ్ రాజేష్. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన అసోసియేషన్ జిల్లా బాధ్యులకు ,రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో డాన్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి విజేత, డాన్సర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు శ్యాం మాస్టర్, రాయల నాగరాజు మాస్టర్, దాసరి చంటి మాస్టర్, భవాని శంకర్ మాస్టర్,వినయ్ మాస్టర్, బన్ మాస్టర్, గణేష్ మాస్టర్, ఈవీ ఆర్గనైజర్ ఫైళ్ల సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు ....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు, -దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం**

**-ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**







ఖమ్మం (సూర్య బ్యూరో):

నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ బల్లేపల్లి జయనగర్ కాలనీలో ఎల్.ఆర్.ఎస్. నిధులు 2 కోట్లతో చేపట్టిన సైడ్ డ్రైన్ నిర్మాణం, ఖమ్మం ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్సి కాలని చర్చి వరకు జయనగర్ కాలనిలో రోడ్డు పురోగతి పనులు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి 25 లక్షలతో 3 వ డివిజన్ నందు సి.సి.రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో దివంగత కార్పొరేటర్ జగన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన డివిజన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ఖానాపురం, బల్లెపల్లి, బాలాపేట్ నుంచి ఖమ్మం పట్టణంలో వచ్చిన వరద నివారణకు 200 కోట్లతో సర్ ప్లస్ నీరు ధంసలాపురం మీదుగా మళ్ళీ మున్నేరు వెళ్ళే విధంగా కాలువ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. ఖమ్మం ఖిల్లా, వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు ప్రణాళికలు చేపట్టామని, ఈ రోజు వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు 3 కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్ వే ద్వారా సందర్శకులు వెళ్లేందుకు, పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు 30 కోట్లతో పనులు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనవరి 26 నుంచి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని అన్నారు. మొదటి దశలో అత్యంత పేదలకు ప్రభుత్వ సహాయం అందుతుందని, తరువాత దశలవారీగా అర్హులందరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని, ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుండి రేషన్ కార్డుల క్రింద సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మన జిల్లాలో లక్ష టన్నులు అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నూతన వైద్య కళాశాల జిల్లాకు రావడంతో పాటు జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే మన పి.హెచ్.సి. లు, ఏరియా ఆసుపత్రిలను మంత్రి చొరవ వల్ల అభివృద్ధి చేసుకుంటూ పోతున్నామని అన్నారు. విద్యా రంగంలో మన పిల్లలు అద్భుతంగా ఎదగాలనే ఆకాంక్షతో జిల్లాలో 60 ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ప్రవేశ పెట్టామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన మౌళిక వసతులు కల్పించుకుంటూ పోతున్నామని అన్నారు. జిల్లాలో 575 కోట్ల రూపాయలతో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 160 కోట్ల బోనస్ ఇచ్చామని అన్నారు. భక్త రామదాసు, నాగార్జున సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల క్రింద సాగు సజావుగా అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెలాఖరుకు వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు గ్రౌండింగ్ అవ్వాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-కుటుంబానికంతటికి ఆహ్లాదం కల్గించాలి**

**-పర్యావరణ హిత పార్క్ గా రూపకల్పన**

**-వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పై అధికారులతో కలిసి సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**







ఖమ్మం (సూర్య బ్యూరో):

వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ఫిబ్రవరి నెలాఖరుకు గ్రౌండింగ్ అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం అటవీ శాఖ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనుల కార్యాచరణ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైరా హైవే రోడ్ నుండి వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత భూ యజమానులతో సంధి చర్చలు జరిపి భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణంతో భూ ధరలు పెరిగి, యజమానులు లాభపడతారన్నారు. అర్బన్ పార్క్ వెనుక భాగం ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. సరిహద్దు వివాదాల వద్ద జాయింట్ సర్వే చేపట్టి, సమస్యలు పరిష్కరించాలన్నారు. హైవే రోడ్ పై అర్బన్ పార్క్ వెళ్లే చోట మంచి ఆకర్షణీయమైన ఆర్చ్ ఏర్పాటుచేసి, బస్ స్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ పార్క్ కు మినీ బస్ లు నడిపేలా కార్యాచరణ చేయాలన్నారు. అర్బన్ పార్క్ వద్ద పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. బయటి తినుబండారాలకు అనుమతి ఇవ్వవద్దని, పార్క్ లోపలి క్యాంటీన్ పదార్థాలను మాత్రమే అనుమతించాలని అన్నారు. క్యాంటీన్ ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, బయో వస్తువులు మాత్రమే వాడేలా చూడాలన్నారు. వాటర్ పాయింట్స్, డస్ట్ బిన్ లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు. నామ సూచికలు ఆకర్షణీయంగా ప్రదర్శించాలన్నారు. వాకింగ్ ట్రాక్ అధునీకరించి, వాకింగ్ క్లబ్ లతో మాట్లాడి, వాకింగ్ ట్రాక్ సద్వినియోగం చేసుకునేలా, వాకర్స్ ప్రకృతితో మమేకమై మరింత ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. పిల్లలకు ప్లే జోన్, యువతకు అడ్వాంచర్ పార్క్, యోగా, వాకింగ్ ట్రాక్ ఇలా అన్ని వయసుల వారు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ చుట్టూ పెట్రోలింగ్ చేపట్టాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డీవో మంజుల, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఇరిగేషన్ ఇఇ రామకృష్ణ, డిఇ రాంప్రసాద్, ఎఫ్ఆర్వో నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ నూతన కమిటీ ఎన్నిక



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:

టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్ ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శుక్రవారం ఖమ్మం లోని యూనియన్ కార్యాలయంలో కేంద్ర సంఘం నియమించ బడిన పరిశీలకులు ముత్యాల సత్యనారాయణ, కస్తూరి వెంకట్, జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గ నూతన కమిటీ నియామక పత్ర ఉత్తర్వులు జిల్లా నాయకత్వానికి అందజేశారు. జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారిగా వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శులుగా తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీగా టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, రహీమ్ ఖాన్, వాసాల శ్రీను బి, నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

# శ్రీ కృష్ణప్రసాద్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



ఖమ్మం (సూర్య బ్యూరో):

పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంతో కొనసాగుతున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన వర్చుసా ఫౌండేషన్ టీమ్ లీడర్స్ కృష్ణ ఏదుల, శ్రీనివాస్ సుబ్బారావు, అవిజిత్ శర్మ, అరుణ గారితో కలిసి స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ భవనం నిర్మాణానికి శుక్రవారం స్కూల్ ఆవరణలో శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరై శంకుస్థాపనలో పాల్గొన్నారు. ప్రైమరీ విద్యార్థుల తరగతుల భవనం శిధిలావస్థలో వుండటంతో సామాజిక సేవలో భాగంగా స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠా శర్మ చొరవతో Virtusa ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు Virtusa ఫౌండేషన్ తెలిపింది. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, టిఫిన్ బాక్స్ లు అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు, సురేష్, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# వైరా సబ్‌రిజిస్ట్రార్: బీ.రామచంద్రయ్యసస్పెన్షన్

**-అర్ధరాత్రి వరకు రిజిస్ట్రేషన్లు చేసిన వ్యవహారంలో చర్యలు**

వైరాసూర్యమేజర్ న్యూస్::-

ఖమ్మం జిల్లా వైరా సబ్ రిజిస్ట్రార్ బి.రామచంద్రయ్యను సస్పెండ్ చేస్తూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వైరా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వేదికగా భారీగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారనే అంశంపై ఈ నెల 10వ తేదీన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. కొణిజర్ల మండలంలోని ఓ స్థిరాస్తి వెంచర్‌కు చెందిన స్థలాలను గతనెల 28న అర్ధరాత్రి వరకు రిజిస్ట్రేషన్లు చేయడమే కాకుండా ఐదు స్థలాలను డబుల్ రిజిస్ట్రేషన్లు చేశారనే కారణంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు సంబంధిత శాఖ కమిషనర్ జ్యోతిబుద్ధప్రకాశ్ ఉత్తర్వుల్లో వెల్లడించారు. కొణిజర్ల సమీపంలోని స్థిరాస్తి వెంచర్ వ్యవహారంలో భూ యజమానులు, డెవలపర్ మధ్య తలెత్తిన విభేదాల కారణంగా వివాదం రాజుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబరు 28 రాత్రి వరకు జరిగిన రిజిస్ట్రేషన్లలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో అంతర్గత విచారణ చేసిన అధికారులు 5 స్థలాలకు డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించి సంబంధిత ప్లాట్ల నంబర్లను(కొణిజర్ల సమీపంలోని గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్‌లోని ప్లాట్లు 6, 8, 108, 134, 135) సస్పెన్షన్ ఉత్తర్వుల్లోనూ పేర్కొన్నారు. ఈ అంశంలో తదుపరి విచారణ చేసే వరకు క్రమశిక్షణ చర్యలకు గురైన సబ్‌రిజిస్ట్రార్ హెడ్‌క్వార్టర్స్ వదిలి వెళ్లొద్దని ఆదేశించారు.

# ఇరిగేషన్ శాఖలో సమస్యల వెల్లువ

## – అధికారుల సమీక్ష సమావేశంలో అతిథులుగా కనకయ్య ఐ డి సి చైర్మన్గా విజయబాబు



**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్ ).**

ఇల్లందు టేకులపల్లి కామేపల్లి గార్ల బయ్యారం మండలాల ఇరిగేషన్ శాఖకు సంబంధించి అధికారుల సమీక్ష సమావేశం జెకె స్థానిక శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో వివిధ మండలాల రైతుల దగ్గర నుండి సమస్యల వెల్లువ పారింది. ఈ సమీక్ష సమావేశంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, (ఐ డి సి) నీటిపారుదల శాఖ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయ ంబాబు ముఖ్య అతిథులుగా అతిథులుగా పాల్గొన్నారు. పంచాయ తీల వారీగా మండలాల వారిగా రైతులను తమ సమస్యలను చెప్పుకో వాల్సిందిగా శాసనసభ్యులు కోరం కనకయ్య ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు కోరారు. దీంతో అన్ని మండలాల నుండి రైతులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. చెక్ డ్యామ్స్, లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించాలని, అలుగు ఎత్తు పెంచాలని, ట్రాన్సురంలో ఏర్పాటు చేయాలని తూములోని పైపులు పగిలిపోయి పంట పొలాలకు నీరు అందడం లేదని తెలిపారు. చెరువులలో కుంటలలో సిల్టు తీయించాలని రైతులు కోరారు. సర్పంచ్ ఎంపీటీసీలు గ పనిచేసిన తాము ఏఈలను ,డీయిలను కలిసి సమస్యలను వివరించినప్పుడు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వారిని సస్పెండ్ చేయాలని కోరారు. నీటిపారుదల శాఖ అధికారులు కొందరుమండల కేంద్రంలో ఉండకుండా దూరంగా ప్రవేట్ భవనంలో నివసిస్తున్నారని వారిని మండల కేంద్రంలోకి రప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను అన్నిటినీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు క్రియాశీలక సభ్యులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సభ్యులు యువత తమ శక్తినంత ధారపోసి అత్యధిక మెజార్టీతో కోరం కనకయ్యను గెలిపించుకున్నారని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యేగా కనకయ్య ఐడిసి చైర్మన్గా తాను నియమింప బడి ఉన్నామని అంతేకాకుండా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో కీలక శాఖల మంత్రిగా ఉన్నారని తెలిపారు. ఐదు మండలాల్లో ఉన్న రైతులకు ఏవైతే సమస్యలు ఉన్నాయో అధికారుల ద్వారా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చెక్కు డ్యామ్లను లిఫ్ట్ ఇరిగేషన్ లను ఎక్కడైతే కొత్తగా అవసరం ఉన్నాయో అక్కడ నిర్మిస్తామని, అవసరం ఉన్నచోట తూములలో లీకైన పైపులను సరిచేసి కొత్త పైపులను వేయిస్తామని ట్రాన్సారం లను బిగిస్తామని తెలిపారు. అలుగులను ఎత్తు పెంచేందుకు అధికారులతో మాట్లాడి సరి చేయగలమని తెలిపారు. బయ్యారం చెరువు రోల్లపాడు చెరువు లకు సంబంధించి రైతులు ఏదైతే ఇబ్బంది పడుతున్నారో ఆ ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాక్షాత్తు ముఖ్యమంత్రి మంత్రివర్యులు రోళ్ల పాడు లో గోదావరి జలాలను తీసుకువచ్చి ఇల్లెందు నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని బహిరంగ సభలో పేర్కొని మాట మార్చి డిజైన్ మార్చి తన పబ్బం గడుపుకున్నారని ఎద్దేవా చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తాను, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్న సహకారంతో పాత డిజైన్తో గోదావరి జలాలను రోడ్లపాడులోకి





తీసుకువచ్చి ఇల్లందు నియోజక వర్గాన్ని సస్య శ్యామ లం చేద్దామన్నారు. మాట ఇస్తున్నానని ఆయన తెలి పారు. మరల రెండు నెలల తర్వాత సమీక్ష సమా వేశం జరుపుకునే ముందు నేటి సమీక్ష సమావేశంలో రైతులను వేధించిన సమస్యలను సరైన ఎస్టిమేట్ తో సాంక్షన్ చేయించుకొని నివారింప చేయాలని అధికారులను ఆయన కోరారు. చిన్న చెక్ డ్యాములను ఎమ్మెల్యే ఫండ్ గాని ఐటిడిఏ ఫండ్ తో గాని నివారి ంపజేసేందుకు అధికారులు కసరత్తులను వెంటనే మొదలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఇల్లందు సొసైటీ చైర్మన్ మెట్టల కృష్ణ, గార్ల సొసైటీ చైర్మన్ దుర్గాప్రసాద్, బయ్యారం రైతు నాయకులు మూల మధుకర్ రెడ్డి, కామేపల్లి మాజీ జెడ్పిటిసి సొసైటీ చైర్మన్ మల్లి బాబు యాదవ్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, బోర్డు మాజీ సర్పంచ్ కోరం సురేందర్,ఎంపీటీసీ పూనేమ్ సురేందర్, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిల్లా శ్రీనివాస్, మడుగు సాంబమూర్తి, బొల్లసూర్యం, కాకాటి భార్గవ్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తాటి బిక్షం, మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి...

## – సిపిఐ (ఎంఎల్ )పార్టీ నాయకురాలు తోడెం దుర్గ..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–**

కూడు, గూడు లేని పేదవారినికి ఆదుకోవడమే తమ పార్టీ లక్ష్యం అని సిపిఐ ఎంఎల్ పార్టీ నియోజకవర్గ నాయకు రాలు తోడెం దుర్గ అన్నారు. ఇటీవల ఇల్లు లేని నిరుపేదలకు పూర్తి కాకుండా నిరుపయోగంగా ఉన్న రెండు పడకల ఇళ్లను సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో పేదవారికి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రెండు పడకల ఇల్లు వద్ద డేరాలు ఏర్పాటు చేసుకొని నివాసము ంటున్న ఇళ్ల వద్దకు ఆ పార్టీ నియోజవర్గ నాయకురాలు తోడెం దుర్గ శుక్రవారం విచ్చేసి గుడారాలు వేసుకొని ఉంటున్న ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవ త్సరాలలో నిజమైన గూడు లేని నిరుపేదలకు ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. పేదవాడు ఎన్నటికీ పేదవాడిలాగే ఉంటాడని ఈ క్రమంలోనే ప్రస్తుత ప్రభుత్వం పేద ప్రజల జీవన విధానం పై దృష్టి సారించి గూడు లేని నిరుపేదలకు ఇల్లను ఏర్పాటు చేసి, అర్హులైన పేద వారికి రేషన్ కార్డులు



ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలలో అవకతవకలు లేకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంచుకొని ఇళ్ళను మం జూరు చేయాలని ఆమె అన్నారు. ఈ దిశలోనే ఎన్నికల వాగ్దానాలలో చేసిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పందురి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జెకె డిజిటల్ లైబ్రరీని పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )**



ఇల్లందు జే కే కాలనీలోని ప్రధాన రహదారి ప్రక్కన కోటి రూపాయలతో నిర్మించిన డిజిటల్ లైబ్రరీకి మోక్షం కలగనుంది.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం తన సహచరులతో సందర్శించారు. ఎట్టకేలకు ఈనెల 24న డిజిటల్ లైబ్రరీ ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభం కానున్నదని విశ్వసనీయ సమాచారము ద్వారా తెలియ వచ్చింది. ఎంతో చూడచక్కగా మంచి క్వాలిటీతో విశాలంగా సుమారు 70 చైర్లు వాటిపై కూర్చొని రాసుకునేందుకు ఒక సౌకోర్యవంతంగా ఉన్నాయి. నూతన బీరువాలు, గాలి వెలుతురు కలిగి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబ మూర్తి, బొల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్ మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము బోడు మాజీసర్పంచ్ కోరం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇల్లందులో శ్రీ కుసుమహరినాధ 80 వ ఆనంద మహోత్సవములు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –**





ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు స్థానిక శ్రీ కుసుమహరినాధ ప్రచార సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీ కుసుమ హరినాధ 81 ఆనంద మహోత్స వములు నిర్వహిస్తున్నట్లు ఇల్లందు కుసుమ హరినాధ సేవ సమితి నిర్వాహకులు తెలిపారు. ఈనెల 18 వ తేదీ ఉదయం ప్రభాత సేవ,ప్రభాత సంకీర్తన, జ్యోతి ప్రజ్వల,ఉప సన్మానం, సామూహిక 19వ తేదీ ప్రభాత సేవ తదితర కార్యక్రమాలు, అదేవిధంగా 20 వ తేదీ న వేకువ జామున జయ కుసుమ కుమారి జయ నామ ప్రారంభం, కుంకుమ పుష్పార్చన 108 మంది దంపతులచే నిర్వహించ నున్నారు.రాత్రి కుసుమ హరిన్నాదుల ఊరేగింపు దివ్య హారతి తో ముగుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్పులు చేర్పులు చేయడానికి ప్రచార సంస్థకు పార్టీ హక్కులు ఉంటాయని వారు తెలిపారు.ప్రత్యేక వసతులు కావలసిన వారు పుల్లూరు స్వరాజ్య గుప్త ఇల్లందు,మొబైల్ నం.9849304606 ను సంప్రదించాలని తెలిపారు.

# ఫార్మసిస్టుల పాత్ర కిలకం: ట్రైని కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**




వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఫార్మసిస్టుల పాత్ర కిలకమని ట్రైని కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో శుక్రవారం ఫార్మాసిస్ట్ ల వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ నకు ముఖ్య అతిధిగా ట్రైని కలెక్టర్ హాజరై మాట్లాడుతూ మందుల నిలవలు, సరఫరాలు "ఈ" ఔషది పోర్టల్ లో అప్ డేట్ చేసి రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లు జిల్లా లో అన్ని ఆసుపత్రిలలో సరిపడా మందు లను నిలువ ఉంచి రోగులకు సరిపడా మాత్రలను అందించి ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకట రమణ సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీ ఆఫీసలో విజయ వంతమైన ఉచిత కంటి పరీక్షలు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్ ) –** స్థానిక సీపీఎం ఆఫీసు ఏలూరి భవన్ లో శరత్ మాక్స్ విజన్ వారి సౌజన్యం తో ఉచిత కంటి పరీక్షలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ గత రెండేళ్లుగా శరత్ మాక్స్ విజన్ వారి సౌజన్యం తో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని ఈ సదుపాయాన్ని పేద మధ్యతరగతి ప్రజలు ఉద్యోగస్తులు వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారని, ఆనేక మంది తక్కువ ధరలతో కంటి ఆపరేషన్లు చేసుకొని కళ్ళు బాగుచేసుకున్నారాన్నారు. అంతే కాకుండా బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు కార్డు దారులకు ప్రతీ నెల 36రకాల రక్త పరీక్ష సేవలు అందించే విధంగా సీపీఎం పార్టీ కార్యాలయం లో ఉచిత ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లోపార్టీ నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, కామ నాగరాజు, వెంకన్న, పవన్ పాశి లు పర్యవేక్షించారు. శరత్ మాక్స్ విజన్ క్యాంప్ కో ఆర్డినేటర్ విక్రమ్ సింగ్, కౌన్సిలర్ శ్రీకాంత్, ఆప్తమెథిస్ట్ ప్రశాంత్, టెక్నికల్ అసిస్టెంట్ ఖాజా పాషా కంటి పరీక్షలు నిర్వహించారు. 234మంది కంటి పరీక్షలు చేయించు కొన్నారని సిబ్బంది తెలిపారు. మళ్లీ ఫిబ్రవరి 21వ తేది మూడో శు క్రవారం ఇల్లందు సీపీఎం పార్టీ కార్యాలయం లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

### టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) :** ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రదమ మహాసభను జయప్రదం చేయాలని టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న అన్నారు. ముఖ్యమంత్రి హామీ ప్రకారం ఆటో డ్రైవర్లకు రూ 12 వేలు ఇవ్వాలని,తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ, ఈనెల 20 న టేకులపల్లి సేవాలాల్ గుడి ఆవరణలో జరిగే సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లందు కేఓసి నుండి ఇల్లందు టిప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ శ్రీదేవి గ్యారేజ్, కొత్త బస్టాండ్ ఆటో, టాటా మ్యాజిక్ ల అడ్డాల వద్ద కరపత్రాల ఆవిష్కరణ చేశారు. టిపిఏయండబ్ల్యూయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాయం వెంకన్న, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి అయిన ప్రారంభం నుండి నేటి వరకు, కోల్ ట్రాన్స్పోర్ట్ చేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలుకు నోచుకోవటం లేదన్నారు. లాభాలలో వాటా కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చినట్టు టిప్పర్ డ్రైవర్లకు కూడా ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో ఆటో జీప్ క్యాబ్ మ్యాజిక్ రంగాల డ్రైవర్లు కుదేలైపోయారని అన్నారు. ప్యాసింజర్ ఎక్కే వాళ్ళు లేక కుటుంబాలు పస్తులు ఉంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఎన్నికల హామీ మోటారు రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. సంవత్సరం కావస్తున్న దాని మీద ఉలుకు పలుకు లేదన్నారు. ప్రభుత్వం డ్రైవర్లకు 12 వేల రూపాయలు హామీతో అటుకెక్కిందన్నారు. ఇటువంటి తరుణంలో ఆటో మోటార్ జిల్లా మహాసభ ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతుందని డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం డ్రైవర్లను కదిలించే పోరాట రూపాలు చర్చించేందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, ఏరియా నాయకులు పిల్లి మల్లేష్, విజయ్ బాలు రాజు, మౌర్య కార్తీక్ రాంబాబు సురేష్ నాగేష్ సందీప్ కిరణ్ ప్రశాంత్ రమేష్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగం తెలంగాణలో ఎంతగానో అభివృద్ధి చెందింది





### మోకాళ్ళ ఆపరేషన్ లలో పెను మార్పులు చోటు చేసుకుంది

### అందరికి అందుబాటులోకి రోబోటిక్ ఆపరేషన్ లు

### తక్కువ ధర... ఎంతో మన్నికగా ఉండే రోబోటిక్

### విలేకర్ల సమావేశంలో డాక్టర్ సునీల్ దాచేపల్లి

**కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్)–** శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన పెను మార్పుల కారణంగా వైద్య రంగంలో కూడా పెను మార్పులు చోటు చేసుకున్నాయని, ప్రధానంగా వైద్య రంగం తెలంగాణలో ఎంతగానో అభివృద్ధి చెందిందని ప్రముఖ ఆర్థో పెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ దాచేపల్లి పేర్కొన్నారు. శుక్రవారం ఇక్కడి సూర్య ప్యాలస్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి పరిస్థితుల కారణంగా 70 శాతం మందికి మోకాళ్ళ ఆపరేషన్ లు జరుగుతున్నాయని, ఇవి తప్పని సరిగా మోకాళ్ళ నొప్పుల బాధితులు చేయించుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కాగా మోకాళ్ళ ఆపరేషన్ లు చేసే విషయంలో కూడా పెను మార్పులు వచ్చాయని, తొలుత మోకాళ్ళలో గుజ్జు అరిగిపోయిన వారికీ గతంలో కీలు మార్పిడి జరుగుతుండేదని వ్యాధి బాధితులు సదరు ఆపరేషన్ చేసుకునేందుకు రాని పరిస్థితులు ఉండవన్నారు. అయితే క్రమేణా మోకాళ్ళ ఆపరేషన్లు తేలికగా చేసేవిధానం అమలులోకి వచ్చిందని దీనికి సంబంధించి రోబోటిక్ ఆపరేషన్లు ప్రస్తుతం చేయడం జరుగుతుందన్నారు. కాగా మోకాళ్ళ నొప్పులు ప్రారంభమైన సమయంలో 1,2 దశలలో కేవలం ఇంజక్షన్ లు వేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అప్పటికి మోకాళ్ళ నొప్పులు తగ్గక పోతే ఆర్థోపెడిక్ రంగంలో వచ్చిన మార్పుల కారణంగా రోబోటిక్ ఆపరేషన్లు చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గతంలో విదేశాల్లో వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా వున్నా వారే వెళ్లేవారన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కూడా వైద్య రంగం అభివృద్ధి చెందిందని, దీని వల్ల పేద, సామాన్య మధ్య తరగతి ప్రజలకు కూడా తక్కువ ధరలకు రోబోటిక్ ఆపరేషన్ లు చేయించుకునేందుకు అవకాలు ఏర్పడ్డయని తెలిపారు. ఈ సందర్భంగా రోబోటిక్ ఆపరేషన్లు చేపించుకున్న ఉష, విజయ లక్ష్మిలు తమకు జరిగిన రోబోటిక్ ఆపరేషన్ కు సంభందించి సంతృపిటి వ్యక్తం చేసి తమ అభిప్రాయాలను వెల్లడించారు. రోబోటిక్ జాయింట్ రీ ప్లేస్ మెంట్ సర్జరీ వల్ల చాల ప్రయోజనులు ఉన్నాయని, ఆపరేషన్ జరిగిన వెంటనే పేసెంట్లు తమకు తామే నడిచి వెళ్లడమే కాకుండా తమ పనులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ఆపరేషన్ చేయించుకున్న వారు జీవిత కాలం హాయిగా నొప్పులు లేకుండా ఉండవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణంకై ఐఎఫ్టియుల విలీనసభను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణం, విస్తరణకై జనవరి 18న కొత్తగూడెంలో జరుగు రెండు ఐఎఫ్టియు ల విలీనసభను అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు కొత్త బస్టాండ్ సెంటర్లో ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. 18న ఉదయం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు ర్యాలీ అనంతరం సభ ప్రారంభమవుతుందని అన్నారు. ఈసభలో ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ,సాదినేని వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి టి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి. ప్రదీప్, పి.ప్రసాద్ హాజరై ప్రసంగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు నాయకులు ఆదెర్ల అంజయ్య,ఎల్. ధనంజయ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారుల ఇళ్లకు సర్వే అధికారులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్త రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితా సిద్ధమైంది. మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితా కార్యాలయాల్లో ఉంచారు. శుక్రవారం ఎంపిఓ తులసిరామ్, కాకర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి నాని బాబు జాబితాలోని లబ్ధిదారుల నిర్ధారణ కొరకు వారి ఇళ్లకు వెళ్లి సర్వే నిర్వహించారు. వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరైయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలొ యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జీడుగు రాఘవ, సోబ్బని లాలయ్య, దొప్ప వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పాటు పడాలి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రతి ఒక్కరు పార్టీ కోసం పాటు పడాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండు రంగా చార్యులు అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవి పల్లి సంజయ్ నగర్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు గుట్టి ఉపేందర్ సింగ్, సతీమణిని ఘనంగా సన్మానించారు. మాలోత్ గాంధీ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొదమ సింహం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ఎంతో మంది సీనియర్ నాయకులు పార్టీ గురించి అహర్నిశలు పాల్పడి ఎంతో మందికి స్ఫూర్తి నిచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ ధార్మిక్ సెల్ అధ్యక్షుడు గుమలాపురం సత్యనారాయణ, లక్ష్మీదేవి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, రావుల రాము, రమేష్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయాలను తనిఖీ నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికారా సంస్థ కార్యదర్శి జి.భానుమతి కొత్తగూడెంలో ఉన్న శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల మరియు వృద్ధాశ్రమం, శ్రీ జ్యోతి అనాధావృద్ధాశ్రమం, శ్రీ సత్య సాయి అనాధ వృద్ధాశ్రమాలను సందర్శించి వారికి కల్పిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి ఆశ్రమ నిర్వాహకులను తగు సూచనలు ఇస్తూ సౌకర్యాలు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ఆశ్రమాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు అమలు చేయాలి

### న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రదర్శనలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని సిపిఐ ఎంఎల్ఏ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు భూక్య హర్జ, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బద్దుతండ గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. ఎన్నికలలో గెలవడం కోసం అనేక వాగ్దానాల వరాలను ఇచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వితంతువులకు, వికలాంగులకు, మహిళలకు ఇస్తామన్నా హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇంకా తదితర హామీలను అమలు చేయడంలో తాత్సారం చేస్తూ ప్రజల వ్యతిరేకతను మూట కట్టుకుంటుందని అన్నారు. తక్షణమే రైతు భరోసా, రుణమాఫీ మిగతా గ్యారెంటీల అమలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిర్వహించే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు రామచందర్, ఎట్టి నరసింహారావు, బాలు ,మాన్సింగ్ ,పడిత, హరీష్, దివాకర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం మనుగడకు, ప్రమాదకరమైన విధానాలను రూపొందిస్తుందని, ప్రభుత్వరంగ సంస్థలను పరిశ్రమలను, వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు పూను కున్నదని, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చారని కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే.సీతారా మయ్య శుక్రవారం టేకులపల్లి లో కార్మికులకు పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు కార్యాలయంలో ఎండి.రాసుద్దీన్ అధ్యక్షతన రెండు సంఘాల జిల్లా కమిటీల సమావేశం లో మాట్లాడారు. ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఎన్నిక ఈ సమావేశంలో ఐఎఫ్టియు నూతన జిల్లా కమిటీని ఎన్నిక చేయడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా కే.సారంగ పాణి,ప్రధాన కార్య దర్శిగా జే.సీతారామయ్య, ఉపాధ్యక్షులుగా తోడేటి నాగేశ్వరరావు, డి.ప్రసాద్, మిడిదొడ్డి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఎండి.రాసుద్దీన్, ఎన్.సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్,కోశాధికారిగా ఎం.మల్లికార్జున్ లు ఎన్నికైనట్లు తెలిపారు.

# నవ్వుతూ జీవించాలి... నవ్విస్తూ జీవించాలి

### షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)-** మాటే మనిషి మనస్తత్వాన్ని నడవడికను తెలుపుతుంది అని జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా స్థానిక కొత్త గూడెం లోని 'మదీనా మస్జిద్ ' ఆయన మాట్లాడుతూ, ఇస్లాం ఒక సార్వజనీన జీవితం పేరని, మానవులు సాటి మానవులను మాటల ద్వారా, చేతులు ద్వారా కష్టం నష్టం కలిగించ రాదని బోధిస్తుంది అని అన్నారు."కల్మషం లేని చిరునవ్వుతో సాటి వారిని పలకరించడం కూడా ఆరాధనే. నాలుక, మర్మాంగాన్ని అదుపులో ఉంచుకున్న వారు స్వర్గవాసులని " ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించారని, నాలుక దైవం ఇచ్చిన గొప్ప వరం. దానిని సమాజం లో శాంతి, ప్రేమను పంచే పనులకు మాత్రమే ఉపయోగించాలి అని, పగ, ప్రకోపాన్ని పెంచి సమాజం లో అశాంతి అలజడులు పెంచడానికి ఉపయోగించ రాదని కోరారు. చెడు, అశ్లీల మాటలు మాట్లాడకుండా ఉండేలా, నమాజ్, రోజా, హజ్ శిక్షణ ఇస్తాయని, ఖురాన్ మరియు ప్రవక్త ముహమ్మద్ బోధనలు ఆచరిస్తూ, సమాజం లో మంచిని వ్యాపింప చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖుత్బుదీన్, ఘని, షారుఖ్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్ల గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం





### ఆరోగ్య మహిళా, అమ్మకోసం పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోండి

### యర్రగుంట వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక

**చంద్రుగొండ,సూర్య (మేజర్‌న్యూస్)-** దామరచర్ల గ్రామంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం చంద్రుగొండ మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ మందులను అందజేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ... ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఎలాంటి వ్యాధులు కూడా దరిచేరవన్నారు. ముఖ్యంగా తాగిపడేసిన కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ డబ్బాలు, ఇంటి పరిసరాల్లో లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే నీటి డ్రమ్ముల్లో ఉన్న నిల్వ నీటిని ప్రతివారం తీసివేయాలన్నారు. ఇలా చేయడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. దీనితోపాటు ప్రతి మంగళవారం, శుక్రవారం, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ, అమ్మకోసం, అనే పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మహిళల్లో వస్తున్న దీర్ఘకాలిక వ్యాధులను సమూలంగా నివారించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కావున మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ప్రకాష్ రావు, ఎమ్.ఎల్.హెచ్.పి హారికా, ఆరోగ్య కార్యకర్త భవాని, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రథమ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### మోటార్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### ముఖ్యమంత్రి హామీ ప్రకారం ఆటో డ్రైవర్లకు రూ 12 వేలు ఆర్థిక సాయం ఇవ్వాలి :టియూసిఐ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ ఈనెల 20వ తేదీన టేకులపల్లి సేవాలాల్ గుడి ఆవరణలో జరుగు మహాసభ ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం కొత్తగూడెం లోని ఆటో అడ్డాల వద్ద కరపత్రాల ఆవిష్కర చేయటం జరిగింది అనంతరం టియుసి ఐ జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్ రావు కోశాధికారి పి సతీష్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి అయిన ప్రారంభం నుండి నేటి వరకు, కోల్ ట్రాన్స్పోర్ట్ చేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలుకు నోచుకోవటం లేదన్నారు. లాభాలలో వాటా కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చినట్టు టిప్పర్ డ్రైవర్లకు కూడా ఇవ్వాలన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో ఆటో జీప్ క్యాబ్ మ్యాజిక్ రంగాల డ్రైవర్లు కుదేలైపోయారన్నారు. ప్యాసింజర్ ఎక్కే వాళ్ళు లేక కుటుంబాలు పస్తులు ఉంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఎన్నికల హామీ మోటారు రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, సంవత్సరం కావస్తున్న దాని మీద ఉలుకు పలుకు లేదన్నారు. ప్రభుత్వం డ్రైవర్లకు రూ 12 వేలు హామీతో అటుకెక్కిందన్నారు. ఇటువంటి తరుణంలో ఆటో మోటార్ జిల్లా మహాసభ ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతుందని డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈమహాసభ కు ఆటో మోటార్ డ్రైవర్ల అందరూ కూడా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా అధ్యక్షులు ఎం .చంద్రశేఖర్. కే .ప్రసాద్. రమేష్ ప్రమోదు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియుల విలీన సభను జయప్రదం చేయండి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు రెండు రాష్ట్ర కమిటీ ల విలీన సభను శనివారం కొత్త గూడెం క్లబ్ లో నిర్వహిస్తున్నందు న జయప్రదం చేయాలని కోరుతూ రైటర్ బస్తీలో,బాబు క్యాంపులో ప్రచారసభలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్ అధ్యక్ష వహించగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య,సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎండి.రాసుద్దీన్, ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేశ్వరావు ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 11 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లో రెండు ఐఎఫ్ టియుల రాష్ట్ర విలీన సభ జరుగుతుందని ఈ సభకు ఉభయ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు జి.అనురాధ,ఐ.కృష్ణలు అధ్యక్ష వహిస్తారని వివరించారు ఈ విలైన సభను ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రారంభిస్తూ ప్రసంగం చేస్తారని తెలిపారు. విలీన సభలో వివిధ అంశాలపై కేంద్ర రాష్ట్ర నాయకుల ప్రసంగ పాఠాలు ఉంటాయని ఇందులో భాగంగా అంతర్జాతీయ కార్మిక పరిస్థితులు అనే అంశాన్ని జాతీయ ఉపాధ్యక్షులు బి. ప్రదీప్" "జాతీయ కార్మిక వర్గ స్థితిగతులు అనే అంశాన్ని జాతీయ నాయకుడు సాదినేని వెంకటేశ్వర రావు" "మోడీ ప్రభుత్వ ఫాసిజంపై ప్రమాదాన్ని ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్ కార్మిక వర్గంలో కర్తవ్యాలు అంశాన్ని ఐఎఫ్ టియూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ వివరిస్తారని వారు తెలిపారు.ఈ సభలో నాయకులు ఎం. శ్రీనివాస్,ఆర్.జనార్ధన్.జే. సీతారామయ్య కే.సారంగపాణి తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు కార్మిక ప్రదర్శన జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాల్లో కరుణ, నాగ లక్ష్మి, పద్మ, నరసింహ, కృష్ణ, భగ వాన్, రాధ, పుష్పరాజ్, మరియ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలి





### క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

### జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు వన్నె తేవాలి

### క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక కృషి

### సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎస్ కే సాబీర్ పాషా

**పాల్వంచ.రూరల్, సూర్య (మేజర్ న్యూస్)-** గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ మండలం కిన్నెరసాని కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల గ్రౌండ్లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజులు పాటు నిర్వహించారు పోటీల్లో మండలం నుండి 20 టీములు పాల్గొనగా హోరాహోరి జరిగిన మ్యాచ్లో కిన్నెరసాని జగన్నాథపురం ఫైనల్ మ్యాచ్ ఆడగా జగన్నాథపురం టీం గెలుపొందినది ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ఫస్ట్ ప్రైజ్ జగన్నాథపురం సెకండ్ ప్రైజ్ కిన్నెరసాని జట్లకు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ కొమరం భీమ్ యువతను అభినందించారు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జీతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు. కొంగర అప్పారావు ఎస్కే కాసిం విజయ్ కుమార్. కొమరం భీమ్ యువత వజ్జా రామకృష్ణ,వజ్జా విక్రాంత్ తాటి సురేష్ ఎస్ కే . ఆరీఫ్. బొ ర ఉదయ్ రాంబాబు గోకినపల్లి అప్పారావు. శెట్టిపల్లి లక్ష్మణరావు తదితర.క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** నేడు కొత్తగూడెంలో జరిగే ఐ.ఎఫ్.టియు విలీన సభను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు మరాఠీ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కే ఓ సి బాడీ లారీల కార్మికులతో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ.. భారత విప్లవానికి పురోగామి వర్గమైన కార్మిక వర్గాన్ని సంఘటితపరిచి సమస్యల పరిష్కారానికి మిలిటెంట్ ఉద్యమాల వైపు నడిపించే లక్ష్యంతో ప్రత్యామ్నాయ విధానాలతో 1978లో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు విశాల కార్మిక క్షేత్రంలో ఒక ప్రత్యనాయ కేంద్రంగా ఏర్పడిందని, గత నాలుగున్నర దశాబ్దాల కాల వ్యవధిలో ప్రత్యామ్నాయ కేంద్రంగా ఏర్పడిన ఐఎఫ్టియు బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించిందని, నిలకడ కలిగిన నిర్మాణాత్మక పోరాటంలో నిర్మించి పలు విజయాలు సాధించిందన్నారు. గత నాలుగున్నర దశాబ్దాల కాల వ్యవధిలో ప్రత్యామ్నాయ కేంద్రంగా ఏర్పడిన ఐఎఫ్టియు బలమైన కార్మిక ఉద్యమాన్ని నిలకడ కలిగిన నిర్మాణాత్మక పోరాటం నిర్వహించిందని పలు విజయాలు సాధించిందని ఈ క్రమంలో ఐఎఫ్టియు సంస్థాగతంగా అనేక విజయాలు సాధించిందని ఈ క్రమంలో ఐఎఫ్సియు సంస్థ గతంగా అనేక ప్రతికూల పరిస్థితులు చవిచూసిందని ఆటుపోట్లకు లోన్ అయిందని చీలికలకు గురైందని నేడు దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులు బావ సారూప్యత కలిగిన విప్లవ కార్మికుల ఐక్యత అవశ్యకత నేపథ్యంలో నేడు ఐఎఫ్టియు విప్లవ సంస్థలు విలీనం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్, వెంకటేష్, రాంబాబు,వెంకన్న పాల్గొన్నారు.




# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** పట్టణపరిధిలో నేడువిద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పాల్వంచ. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9.00 నుండి 11.30 నిమిషాల వరకు. విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తుల కొరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని తెలిపారు. కావున మార్కెట్ ఏరియా, కిన్నెరసాని రోడ్, అయ్యప్ప నగర్, దమ్మపేట సెంటర్, సీతారాంపట్నం, గట్టాయిగూడెం, టీచర్స్ కాలనీ, శ్రీనివాస కాలనీ, పేట చెరువు, కరకవాగు వినియోగదారుల గమనించి సహకరించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని గొల్లపల్లి, సులానగర్, ముత్యాలపాడు క్రాస్ రోడ్డు, కోయగూడెం, టేకులపల్లి గ్రామాలలో జరుగుచున్న ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ సర్వే ప్రక్రియ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే, రేషన్ కార్డుల సర్వే, ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన శుక్రవారం పరిశీలించారు. కోయగుడెం గ్రామంలో రైతు పకీర మునగతోటను పరిశీలించినారు, సులానగర్, ముత్యాలపాడు ఎక్స్ రోడ్డు గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. టేకులపల్లి మండల పరిషత్ ఉపాధి హామీ కార్యాలయాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గడదాసు రవీంద్రా రావు, అదనపు కార్యక్రమాల అధికారి కాలంగి శ్రీనివాస్, కార్యదర్శులు సిద్ధాంత చిట్టి, పవిత్ర, శ్వేత, ఉపాధి హామీ సిబ్బంది తిరుపతయ్య, భీముడు, స్వప్న బాలాజీ, ధనలక్ష్మి, లకన్, సాగర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని, వారిని ఆదుకుంటామని సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం పాల్వంచలో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే కూనంనేని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హులైన ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సాబీర్ పాషాను ఉద్యమకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, సంఘం సభ్యులు ఉబ్బన శీను, ఆరవెల్లి పెద్దబాబు, ఎస్.కె. గౌస్, మోటపోతుల జయరాజు, మహమ్మద్ సద్దాం, తంగేటి రాము, షేక్ ఆసిఫ్, పాషా, ఎస్.కె. నయీం, పఠాన్ సత్తార్, బోగిని సందీప్, ఎన్న నివాస్, ఇబ్రహీం, ఇమ్రాన్, సోహెల్, అక్రమ్, అజ్మత్, అంజద్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపిఎఫ్ వడ్డీ రేట్లను యధావిధిగా కొనసాగించాలి

### ట్రస్ట్ బోర్డు సమావేశంలో కొత్తకాపు లక్ష్మారెడ్డి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సీఎంపిఎఫ్ (భవిష్యనిధి) బోర్డు 183వ సమావేశంలో బిఎంఎస్ చర్చించిన, లేవనెత్తిన అంశాలను బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్లో బొగ్గు కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఎంఎస్ కొత్త కాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెల్లింపుల పెన్షన్ ఆదేశాల,సవరణకు సంబంధించిన అన్ని కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, భవిష్యనిధిని పూర్తిగా ఆన్లైన్ చేసే ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి, బోర్డుకు తెలియజేయాలన్నారు. వితంతు పెన్షన్ కేసుల పరిష్కారాన్ని మరింత సులభతరం చేయడం ద్వారా, పెండింగ్లో ఉన్న అన్ని వితంతు పెన్షన్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, 2024 - 2025 సంవత్సరానికి వడ్డీ రేటును 7.60% కంటే తక్కువకు తగ్గించాలనే యాజమాన్యం ప్రతిపాదనపై, సంస్థ వడ్డీ రేటును 7.60% వద్ద మార్పుకుండా ఉంచాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా పెన్షన్ మొత్తంలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి, రాబోయే కమిటీ సమావేశంలో ప్రత్యేక ఆర్థిక నిపుణులను చేర్చడం నేటి సమావేశంలో నిర్ధారించబడిందని, పెన్షన్, పిఎఫ్ కేసుల పరిష్కారానికి కాలపరిమితిని నిర్ణయించడం ద్వారా, సిఎంపిఎఫ్ ఇనిస్టిట్యూట్ అనవసరంగా పెండింగ్లో ఉంచిన కేసులపై సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సంస్థ డిమాండ్ చేసిందని తెలిపారు.సవరించిన పెన్షన్ కేసులను పే అగ్రిమెంట్ 11 ప్రకారం త్వరగా పరిష్కరించాలని, అన్ని బొగ్గు కంపెనీలలో సమన్వయ సమావేశాలు క్రమం తప్పకుండా జరుగుతాయి, వీటి గురించి బోర్డు సభ్యులకు ముందస్తు నోటీసు ఇవ్వబడుతుందని సీఎం పిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి తెలిపారని పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ద్వారా మంజూరైన రూ 3 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శాసనసభ్యుడి ఆదేశాల మేరకు చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యా నాయక్, అశ్వరావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, నల్లమోతు రమణ, అన్వర్, ఇమ్రాన్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాల దరఖాస్తులు ప్రారంభం

**కొత్తగూడెం కలెక్టరేట్ సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాలోని ఆరు మైనారిటీ గురుకుల పాఠశాలలు (ఇంగ్లీష్ మీడియం విద్యను అభ్యసించేందుకు 2025 - 26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను శుక్రవారం నుంచి ప్రారంభించి ఈ నెల 28వ తేదీతో ముగిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జీ.సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం 5,6,7, 8వ తరగతి విద్యార్థులు, అదేవిధంగా ఇంటర్మీడియట్ లో చేరబోయే విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎమ్మార్ఈఐఎస్ తెలంగాణ.సీజీజీ.జీఓవి.ఇన్ వెబ్సైట్లో విద్యార్థులు తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకుగాను 75 శాతం మంది మైనార్టీలకు, 22 శాతం మంది నాన్ మైనారిటీలకు సీట్లు కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా అనాథలు, వితంతుల, వికలాంగులు, సైనిక ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పిల్లలకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు.

# సింగరేణిలో ఓవర్ మెన్ ప్రమోషన్ పాలసీ లో రీజియన్ వైజ్‌గా పోస్టింగ్‌లను ఇవ్వాలి : ఐఎన్‌టీయుసి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** 2016సంవత్సరములో సింగరేణి నిర్వహించిన ఎక్సటర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా జె ఎం ఈ టీ లు గా చేరిన ఉద్యోగులు ఓవర్ మెన్ ప్రమోషన్ కోసం ఎదురు చూస్తూ వివిధ ఏరియా లలో ఇప్పటికి సీనియర్ మైనింగ్ సర్దార్ గానే విధులు నిర్వహిస్తున్నారు. గత 9 సంవత్సరాల నుండి వారు పనిచేస్తున్న ఏరియాలలో స్థిరనివాసం ఏర్పర్చుకొని వృద్ధులైన తల్లిదండ్రులతో కలసి జీవిస్తున్నారు. ఈనెల23వ తేదీన వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఓవర్ మెన్ ప్రమోషన్ లు ఇవ్వడానికి సింగరేణి సంస్థ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగినది. ఓవర్ మెన్ ప్రమోషన్స్ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా కాకుండా సీనియారిటీ ప్రకారం రీజియన్ ల వారీగా పోస్టింగ్ లు ఇవ్వాలని కేజీఎం ఏరియా లో పని చేస్తున్న సీనియర్ మైనింగ్ సర్దార్‌లు ఈ సమస్య పై ఐఎన్‌టీయుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్‌కు గురువారం వినతి పత్రము ద్వారా తెలియపరిచారు. సమస్యపై స్పందించిన వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఈ విషయాన్నీ ఐఎన్‌టీయుసి సెక్రటరీ జనరల్ జానక్ ప్రసాద్, జీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీవీకే 5 ఐఎన్‌టీయుసి పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సీనియర్ మైనింగ్ సర్దార్ లు జి. నవీన్, మూడు వెంకటేష్, ఎస్ డి. జుబెర్ పాషా, కె. హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపీఎఫ్ 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్వో) 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పింఛన్దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థిరతకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. తొలిసారిగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎంపీఎఫ్ అధికారులు, బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం కోసం సీఎంపీఎఫ్ ద్వారా సేవల అందిస్తున్న విషయాన్ని బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ గుర్తుచేశారు. ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతోపాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం, పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఫైనాన్సియల్ సలహాదారు మిస్ నిరుపమా కొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్సంతోష్, సీఎంపీఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, యూనియన్ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్ర కుమార్, కె.లక్ష్మారెడ్డి, డిడి.రామానందన్, రాకేశ్ కుమార్, ఆశీశ్ క్రిష్ణ మూర్తి, డి.ఎన్.సింగ్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఎస్ఈసీఎల్ సీఎండీ డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా, కోలిండియా డైరెక్టర్(పర్సనల్) డాక్టర్ వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్ అగర్వాల్ హాజరయ్యారు. సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** సంక్రాంతి సందర్భంగా ఆళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ శుక్రవారంతో ముగిసింది. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ఆళ్లపల్లి ఎస్సై సతీష్, వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు,అబ్బు నాగేశ్వరరావు, అనమోలా వెంకటేశ్వరరావు, బూరుగడ్డ రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామ నరసయ్య లు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి అల్లపల్లి ఈగల్స్ టీం ప్రైజ్ మనీ రూ 20వేలు, ఫీల్డ్ గెలుచుకున్నారు, ద్వితీయ బహుమతి అల్లపల్లి ఏ టీమ్ ప్రైజ్ మనీ రూ 10వేలు, ఫీల్డ్ గెలుచుకున్నారు. మొదటి బహుమతి బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ స్పాన్సర్ చేశారు. ద్వితీయ బహుమతి ఆళ్లపల్లి వ్యాపారస్తులు స్పాన్సర్ చేశారని మేనేజ్మెంట్ కమిటీ తెలిపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులు ఆళ్లపల్లిలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మిరియాల చింటూ, నిట్టప్రవీణ్, సత్తార్, నరేష్, నయీమ్, సంతోష్, సాగర్ పాల్గొన్నారు.

# భయాందోళనలో సింగరేణి జేఎంఈటీలు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** 2016 సంవత్సరంలో ఎక్స్టర్నల్ ఎగ్జామ్ ద్వారా 600 మంది కి కంపెనీలో ఉద్యోగ నియమాకాల్లో జెఎంఈటిలుగా నియమించడం జరిగింది. దీనిలో భాగంగా రెండు సంవత్సరాలు షార్ట్ ఫెయిర్ గా మూడు సంవత్సరాలు మైనింగ్ సర్దారుగా సర్వీస్ పూర్తి చేసుకున్న తర్వాత ఓవర్ మెన్ గా పదోన్నతి కల్పిస్తారు. అయితే వీరికి 9 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన నేటికీ నోచుకొని ఓరుమెన్ డెసిగ్నేషన్ అయితే ఈ మధ్యలో కంపెనీ వ్యాప్తంగా పనిచేసే జెఎంఈటిలు దాదాపు 350 మంది అర్హులుగా ఉన్నారని సమాచారం. కానీ కేవలం 150 మందికి మాత్రమే ఓవర్ మెన్ డెసిగ్నేషన్ కల్పిస్తూ స్థాన చలనం కోసం ఈనెల 23వ తేదీ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని సర్కులర్ జారీ చేయడం జరిగింది. దీనివల్ల మిగతా కార్మికులు నష్టపోయి సర్వీస్ లో జూనియర్లుగా ఉండటమే కాకుండా ఆర్థికంగా కూడా నష్టం జరుగుతుంది. చాలాకాలం నుండి కుటుంబాలతో సహా స్థిరపడిన కార్మికులు పిల్లల చదువులు మధ్యలో ఈ రకంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తే పలు రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరిస్తూ హెచ్ఎంఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు ని సంప్రదించడం జరిగింది. హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ జేఎంఈటిల రిక్రూట్మెంట్ అనేది డిప్లమా అర్హతలతో ఓవర్ మెన్‌గా అపాయింట్ అయ్యారు. కాబట్టి వీరికి పదోన్నతి కల్పించినట్టుగా భావించకుండా వెబ్ కౌన్సిలింగ్ సర్కులర్లో కొంతమందికి ఒక తారీకుతో మరికొంతమందికి ఒక తారీకు తో ప్రమోషన్ వర్తించేలా సర్కులర్లో పొందుపరచడం జరిగింది. దీనివల్ల కొంత అయోమయం చోటు చేసుకుంది. అర్హులైన అందరికీ ఖాళీలతో సంబంధం లేకుండా ప్రమోషన్ కల్పించాలని స్థానచలనం చేయకుండా ఏ ఏరియా వాళ్లకు అదే ఏరియాలో ఉండే విధంగా చూడాలని హెచ్ఎంఎస్ యూనియన్ పక్షాన డిమాండ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ ఏరియా లో పనిచేసే ఓర్ మెన్‌లు పాల్గొన్నారు.



# ఐఎఫ్‌టీయుల విలీనం బలమైన కార్మిక ఉద్యమానికి పునాది

## ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు :డి ప్రసాద్

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** దేశ పురోగామి దళమైన కార్మిక వర్గం రాజీలేని నిశ్చయాత్మక పోరాటాలు కొనసాగించాలి, నిన్నటి కార్మిక వర్గానికి వారసులుగా రేపటి కార్మిక వర్గానికి మార్గదర్శకులుగా భారత విప్లవానికి పురోగామి వర్గమైన కార్మికు వర్గాన్ని సంఘటిత పరిచి సమస్యల పరిష్కారానికి మిలిటెంట్ ఉద్యమాల వైపు నడిపించే లక్ష్యంతో ఐఎఫ్టియు పనిచేస్తుందని భారత కార్మిక సంఘాల సామక్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. 1978 లో భారత కార్మిక సంఘాల సామాఖ్య విశాల కార్మిక క్షేత్రంలో ఒక ప్రత్యేకంగా ఏర్పడిందని గత నాలుగున్నర దశాబ్దాల కాల వ్యవధిలో ప్రత్యామ్నాయ కేంద్రంగా ఏర్పడిన ఐఎఫ్టియు బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించిందని నిలకడ కలిగిన నిర్మాణాత్మక పోరాటంలో నిర్వహించిందని పలు విజయాలను సాధించిందని ఈ క్రమంలో ఐఎఫ్టియు సంస్థాగతంగా అనేక ప్రతికూల పరిస్థితులను సవిచూసిందని అన్నారు. ఆటుపోట్లకు లోనైందని చీలికలకు గురైందని నేడు దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులు బావ సారూప్యత కలిగిన విప్లవ కార్మికుల ఐక్యత అవశ్యకత నేపథ్యంలో ఐఎఫ్టియు సంస్థలు నేడు కొత్తగూడెం క్లబ్లో విలీనం అవుతున్నాయన్నారు. సంఘటిత సమరశీల కార్మిక ఉద్యమాన్ని నిర్మించవలసిన అవసరం ఉందని ఈ ఆవశ్యకతను గుర్తించిన ఐఎఫ్టియు బావ సారూప్యం కలిగిన విప్లవ కార్మిక సంఘాల ఐక్యత కోసం కృషి చేస్తుందని అదే సమయంలో దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి వచ్చే సంఘాలతో విశాల ప్రాతిపదికపై ఐక్య కార్యాచరణ దృఢంగా కృషి చేస్తుందని అన్నారు. 2012 వరకు ఒకే సంస్థగా కొనసాగిన ఐఎఫ్టియు 2013 తర్వాత వేర్వేరు నిర్మాణాలు కలిగి పనిచేస్తున్న ఐఎఫ్టియు సంస్థలు ఒకే సంస్థగా ఐక్యం కావాలని ఒకే నిర్మాణం కిందికి రావాలని నిర్ణయించుకున్నాయని అన్నారు. జిల్లాలో సింగరేణి, మోటార్ హమాలి తదితర సంఘటిత అసంఘటిత రంగంలో అనేక ఉద్యమాలను నిర్వహించి సత్ఫలితాలను సాధించిన ఐఎఫ్టియు నేడు ఒకే నిర్మాణం కిందికి రావడం కార్మిక వర్గం హర్షించవలసిన విషయమని ఐఎఫ్టియుకు గత పునర వైభవం కోసం కార్మిక వర్గం సహకరించాలని కోరారు. నేడు కొత్తగూడెంలో జరుగు ఐఎఫ్టియుల విలీన సభకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.



# మచ్చలేని మార్క్సిస్టు మహానాయకుడు జ్యోతిబసు

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** మచ్చలేని మార్క్సిస్టు మహా నాయకుడు జ్యోతిబసు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం స్థానిక మంచి కంటి భవన్లో సిపిఎం మొదటి బ్యూరో సభ్యులు బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు 15వ వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా జ్యోతిబసు చిత్రపటానికి మచ్చ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం వ్యవస్థాపకులలో ఒకరిగా భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ఎనలేని సేవలు అందించారని పార్టీ పొలిటి బ్యూరోలో ఉంటూ బెంగాల్లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి జ్యోతిబసు విశేషమైన కృషి చేశారని ఆయన కొనియాడారు. బెంగాల్ ముఖ్యమంత్రిగా 23 సంవత్సరాల పాటు పనిచేసి బెంగాల్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేకించి భూసంస్కరణలు తీసుకొచ్చి 14 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయడంలో పేదరికం నుండి బెంగాల్ ప్రజలను ఆదుకోవడంలో జ్యోతిబసు ముఖ్యమంత్రిగా కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. రష్యాలో సోవిటి యూనియన్ పతనం అయినప్పుడు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి దిక్సూచిగా బెంగాల్ రాష్ట్రంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సదస్సు ఏర్పాటు చేసి సోషలిజానికి కాలం చెల్లి లేదని పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయంగా సోషలిజం మాత్రమేనని సోవియట్ యూనియన్ కుప్పకూలినంత మాత్రాన ప్రపంచ కమ్యూనిస్టులు బెంబేలెత్తాల్సిన అవసరం లేదని వారికి స్ఫూర్తినిచ్చారు. ముఖ్యమంత్రిగా బెంగాల్ రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించాలని దేశమంతా మత ఘర్షణ జరుగుతున్న సందర్భంలో బెంగాల్ రాష్ట్రాన్ని ప్రశాంతంగా శాంతి భద్రతలు కాపాడడంలో ముఖ్యమంత్రిగా జయప్రదం అయ్యాడని కొనియాడారు. జ్యోతిబసు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో బెంగాల్ రాష్ట్రంలో ఎలాంటి మత ఘర్షణలకు అవకాశం లేదని మతసామరస్యం కాపాడే విధంగా పరిపాలించారని తెలిపారు. నేడు బిజెపి అనుసరిస్తున్న మతోన్మాది విధానాల నుండి భారత ప్రజాస్వామ్యం కల్పించిన మతసామరస్యాన్ని కాపాడడానికి పోరాటాల నిర్వహించడమే జ్యోతిబస్కు అందించే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, జిలకర పద్మ, భూక్య రమేష్, నాయకులు డి వీరన్న, ఎం.వి అప్పారావు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ - మాజీ ఎంపీ నామ

## -ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి - మాజీ ఎంపీ నామ డిమాండ్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, దివంగత మాజీ సీఎం తెలుగు ప్రజల ఆరాధ్య నటులు పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కళా రంగం, ప్రజలకు, రాజకీయ రంగానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు చలనచిత్ర రంగానికి, ప్రజా జీవితానికి, రాజకీయ రంగానికి చేసిన కృషితో పాటు విశ్వమంతటా తెలుగు ప్రజల ప్రతిష్టను పెంచిన ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేశారు. ఈ విషయమై 17వ లోక్ సభ లో తాను పార్లమెంట్ లో ప్రస్తావించడం జరిగిందని ఎన్టీఆర్ కు భారత రత్న ఇస్తే ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారిని గౌరవించినట్లు అవుతుందని నామ తెలిపారు. తనకు ఎన్టీఆర్ అంటే అమితమైన అభిమానం గౌరవం ఉందని నాడు ఎంపీ గా ఎన్నిక కాక ముందు నుండే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో ఎన్టీఆర్ , నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యునిగా, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటులో తాను పాలుపంచుకోవడంతో పాటు, జిల్లా ప్రజల ఆశీర్వాదంతో మొదటి సారి 15వ లోక్ సభకు ఎన్నిక అయినప్పుడు నాడు పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చేసిన పోరాటంలో సఫలీకృతం అయ్యాను అని నామ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ హయంలో రూ.2కే కిలో బియ్యం పథకం, జనతా వస్త్రాల పంపిణీ, అన్న క్యాంటీన్లు, 5 లక్షల ఇండ్ల నిర్మాణం పథకం, పటేల్ పట్వారీ విధానం రద్దు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం తదితర కార్యక్రమాలు పేదల అభిమానాన్నిచూరగొనడంతో పాటు వారికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసానిచ్చారని పేర్కొన్నారు.

# దిప్లా దంపతులను సన్మానిచిన పలు సంఘాల నాయకులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఇటీవల రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా నియమించబడ్డ వాంకుడోత్ దిప్లా నాయక్ తో పాటు ఆయన సతీమణి మంచు కొండా మాజీ సర్పంచ్ విజయ ను ఆయన స్వగృహంలో కలిసిన పలు సంఘాల నాయకులు పూలమాలలు , శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పదవికి మండలంనుండి మొత్తం 30 మంది పోటీ పడగా పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.దుర్గాప్రసాద్ రఘునాథపాలెం మండల అడహాక్ కమిటీని ఏర్పాటు చేశారు. కాగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, టి జే ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు జంగి పల్లి రవి, బహుజన చేసి ఖమ్మం రూరల్ ఇన్చార్జి వెంకటనారాయణ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ప్రకాష్ గౌడ్ , ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు వీరన్న రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా నియమితులైన వాంకుడోతు దిప్లానాయక్ , మాజీ సర్పంచ్ విజయ దంపతులను ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ రక్షణ సమితి టి.ఆర్.ఎస్ (డి)ఆధ్వర్యంలో రైతు ఆకలి దీక్ష

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




టిఆర్ఎస్ ( డి) ఆధ్వర్యంలో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలలో రైతుల కోసం రైతు ఆకలి దీక్ష చేపడుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు రైతులు రుణమాఫీ లేక, రైతు భరోసా అందక, రైతులకు బ్యాంకుల నుండి రుణాలు అందక, నాణ్యమైన వ్యవసాయ క్రిమిసంహారక, రసాయనిక మందులు అందక, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, కౌలు రైతులకు కౌలు భద్రత చట్టం లేకపోవడం వల్ల, రైతు భరోసా సక్రమంగా అమలు కాకపోవడం వల్ల, రైతులకు సరైన మార్కెటింగ్ గిడ్డంగి సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతూ తెలంగాణ రైతన్న అప్పుల ఊబిలో కూరుకొని పోయాడు. అందుకే తెలంగాణ రైతాంగం కోసం రైతు ఆకలి దీక్షను చేపడుతున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రకటించారు.తెలంగాణ రైతన్న అప్పుల ఊబిలోనే పుడుతున్నాడు, అప్పుల ఊభిలోనే జీవిస్తున్నాడు, అప్పుల ఊబిలోనే మరణిస్తున్నాడని, తన కుటుంబానికి అప్పులనే వారసత్వంగా ఇస్తున్నాడని,దీనికి కారణం పాలకులు కాదా అని ప్రశ్నించారు.రైతు పండిస్తున్న వరి, మిర్చి, పత్తి, పసుపు, మొక్కజొన్న, చెరకు, మొదలైన పంటలకు నాణ్యమైన వ్యవసాయ విత్తనాలు అందడం లేదని, మధ్య దళారుల వల్ల రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. బ్యాంకులు సకాలంలో రుణాలు ఇవ్వాలని,గ్రామీణ బ్యాంకులు, ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ రైతులకు పండించే పంటలకు వడ్డీ లేని రుణ సౌకర్యాలను కల్పించే స్థితి తెలంగాణలో వచ్చినప్పుడే రైతు రాజుగా, రారాజుగా తెలంగాణకు వెన్నుముకగా నిలుస్తాడని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# తెలంగాణ బీసీ ప్రజా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎల్లబోయిన సుమేష్ యాదవ్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



వరంగల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల సమావేశం కు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఏళ్ళబోయిన సుమేష్ యాదవుని ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు బీసీ నాయకులు హాజరు అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన కుల గణన వివరాల మీద శ్వేత పత్రం విడుదల చేసి కుల గణన ఆధారంగా పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్ విషయంలో తగు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు నాయిని భారత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా అధ్యక్షులు సుమేష్ యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాల్లో బీసీ ల అభ్యుదయం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వాసం సంభయ్య ఖమ్మం జిల్లా బీసీ నాయకులు గడ్డం నరేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్, మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పింజరమడుగు గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఇల్లు కేటాయించిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను ప్రకటించి వారికి కేటాయించారు. జాబితాలో ఏమైనా చేర్పులు మార్పులు ఉంటే తమకు తెలియజేయాలని కోరడంతో సభకు హాజరైన ఆ గ్రామ ప్రజలు కొన్ని పేర్లు చేర్పులు మార్పులు చేయాలని సూచించారు. దానికి గ్రామసభ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుధాకర్, మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, ఆర్ ఐ సక్రు, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి. సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు ఇంజం నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచులు భాస్కర్, భాషా, పలువురు లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పథకాల సర్వేను సమర్ధవంతంగా పూర్తి చేయాలి

**బోనకల్, జనవరి 17 సూర్య (మేజర్ న్యూస్ ):**

పథకాల సర్వేను సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఖమ్మం డిపిఓ ఆశాలత అధికారులు ఆదేశించారు. మండలంలోని జానకిపురం చిన్న బీరవల్లి గ్రామాల్లో పథకాలపై లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి చేస్తున్న సర్వే ను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఆహార భద్రత కార్డులు ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఎలాంటి ఆసరా లేని వారిని గుర్తించి, వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చాలని సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధన మేరకు అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలన్నారు. సర్వేన పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంట ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎం ఏ ఓ వినయ్ కుమార్ లు వున్నారు.



# ఇందిరా రైతు భరోసాకు భూముల సర్వే

**బోనకల్ జనవరి 17 సూర్య (మేజర్ న్యూస్ ):**



ఇందిరా రైతు భరోసా పథకానికి సంబంధించి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా శుక్రవారం 8 గ్రామాల్లో భూములను సర్వే నిర్వహించారు. బోనకల్, రావినూతల, చిరునోముల, ముష్టికుంట్ల, తూటికుంట్ల లక్ష్మీపురం, రామాపురం, గార్లపాడు గ్రామాల్లో తహాశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, ఎంఏఓ పసునూరి వినయ్ కుమార్ లు భూముల సర్వే చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వెంచర్లను, ఖాళీ స్థలాలను పరిశీలించారు. వెంచర్లు, కొండలు, గుట్టలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా కు వర్తించదన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సత్యనారాయణ,ఏఈఓ లు మరీదు కళ్యాణి, బంధం రజిత తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 18 జనవరి 2025

# సూర్యుడే సెలవని అలసి పోయేనా..

-మంచితనానికి మారుపేరు
-నిజాయితీకి నిలువెత్తు రూపం
-బ్రతికితే నీలాగా బ్రతకాలి
-రాజకీయం చేస్తే నీలాగా చేయాలి
-నువ్వు మా మా మధ్య లేకుండా పోయావంటే నమ్మలేకపోతున్నాం ఇది అబద్ధం అయ్యుంటే బాగుండు
-అందరూ అంటుంటే నమ్మలేదు... దేవుడు మంచి వాళ్ళని తొందరగా తీసుకుపోతాడని ఇప్పుడు నిజమేమో అనిపిస్తుంది
-జీవితంలో ఏం సంపాదించాం...ఏం కోల్పోయాం అన్నది కాదు చివరి క్షణాన నీ వెనక ఎంత మంది వచ్చారు అన్నదే ముఖ్యం ఈరోజు నీ వెనక లక్షలాది జనం వచ్చారు ఇదే నువ్వు సంపాదించుకున్న నిజమైన ఆస్తి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

నీవు లేవన్న వార్త ఈయనే
ఊరు ఊరు గొల్లుమన్నది,
ఎర్రగడ్డ అనే పేరు
ఉన్నంతకాలం నీ పేరు
చిరస్మరణీయంగా ఉంటుంది.....
జోహార్లు గద్దల వెంకటయ్య
సూర్యుడే సెలవని అలసి
పోయేనా..
కాలమే శిలా వలె నిలిచి పోయేనా.
మనిషి మనిషి ని కలిపిన ఓ ఋషి
భువీ ని చేరితని నిలేపెను నీ కృషి
మహాశయా విధి పదే తరిమేర
మహెూష్ణమే రూదిరమే మణిగేరా.




ఆగి పోయేనా త్యాగం కదా
ఆదమరిచేనా దైవం వృధా..
ఆకాశం నినుగని పేరిసిపోతుంది
నెల నీ అడుగుకై ఎదురు చూసింది
చినుకు చినుకు కురిసెను నీ కల
మనసు మనసున రాగిలేను
జ్వలలా...
తుఫాను లా ఏగిసేని ప్రవచనం
తపో జ్వాలా కదిలెని ఈ యువ
జనం
పంచ బూతలే తోడె సదా
పంచ ప్రాణాలే రవ పదా.... జోహార్లు గద్దల వెంకటయ్య మీ ఆత్మకు శాంతి చేకూర్చాలని నీ వెంట నడిచిన ప్రతి ఒక్కరు ఆ భగవంతుని ప్రార్థిస్తున్నారు.

# డినోవా సీడ్స్ వారి ఆధ్వర్యంలో మిరప తోటలో క్షేత్ర ప్రదర్శన

## -శ్రీ చరణ్ సీడ్స్ పాతర్లపాడు వారి సారధ్యంలో

## -ముఖ్య అతిథిగా శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని.ఉపేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

రఘునాధపాలెం మండలం పరిధిలోని చిమ్మపూడి గ్రామంలో మారం ఉపేందర్ రెడ్డి మిర్చి తోటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు . ఈ సదస్సుకు శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని.ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డినోవా కంపెనీ వారి చింటూ 920 మిరప రకం రైతులను లాభాల బాటిలో ఉంచేలా తోడ్పడు తుంది అన్నారు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగనిరోధక మరియు తెగుళ్ళను తట్టుకొనే శక్తి కలిగి ఉండడం డినోవా సీడ్స్ విత్తనాల యొక్క ప్రత్యేకత. ఈ రకం ఏపుగా పెరిగి కాయ రంగు,పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకే విధంగా ఉంటుంది. కాయ పరిమాణంతోపాటు గింజలు ఎక్కువగా ఉండటం వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుంది అని, నాణ్యమైన విత్తనాలు అందించడంలో డినోవా సీడ్స్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. రైతు మారం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఈ విత్తనాన్ని ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి వ్యాయం తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతుకి ఎంతో భరోసాగా ఉంటుంది ప్రస్తుతం తాను సాగుచేసిన రెండు ఎకరాలలో ఎకరానికి 40 కింటాలు




చొప్పున దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని ఉపేందర్ రెడ్డి దినోవా సీడ్స్ కంపెనీ ఎంప్లాయ్ సతీష్ రెడ్డి మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలు హక్కుల సాధనకై శక్తివంచన లేకుండా కృషి చేస్తా





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు గిరిజన హక్కుల సాధనకై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బానోత్ సీతారాం నాయక్ తెలిపారు శుక్రవారం భారతీయ గోర్ బంజారా పోరాట సమితి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడు రవీందర్ చౌహన్ పాల్గొని గోర్ బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా తిరుమలాయపాలెం మండలం మారుమూల ప్రాంతమైన పడమటి తండాకు చెందిన బానోత్ సీతారాం నాయక్ ను నియమించారు. భారతీయ గోర్ బంజారా పోరాట సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ భారతీయ గోర్ బంజారా పోరాట సమితి బి జి పి ఎస్ క్యాలెండర్ ను శుక్రవారం అడిషనల్ సూపర్ డెంట్ అఫ్ పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గోర్ బంజారా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడు రవీందర్ చౌహన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ సీతారాం నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు బాదావత్ రామదాసు నాయక్ కూసుమంచి మండల అధ్యక్షులుగా బానోత్ ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్ట్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ముచర్ల గ్రామ శివారున గల నిమ్మ వాగు ద గ్గర నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో కామేపల్లి ఎస్సై తన సిబ్బందితో వెళ్ళి వారిని అదుపులో తీసుకునే ప్రయిత్నం చే యగా ముచ్చర్ల గ్రామనికి చెందిన షేక్ మౌలా, మద్దుల పల్లి గ్రామానికి చెందిన జక్కుల లింగ స్వామి దొరికినారు, మిగిలిన కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన వెంకటిష్, మర్సకుంట గ్రామానికిచెందిన కృష్ణ పరారీ అయినారు. వారి వద్ద నుండి 800 /- నగదు, 3 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై సాయి కుమార్ గారు తెలిపినారు. ఎస్సై గారితో పాటు సి బ్బంది రాజేష్, మధు, వెంకటరత్నం, ట్రైనింగ్ SI రోహిత్ గారు పాల్గొన్నారు .

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య....

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్....**

అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూసుమంచి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం లోక్యతండా గ్రామానికి చెందిన రైతు వడ్యా నవీన్ కుమార్ (33) వ్యవసాయం మామిడి మొక్కల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. వ్యవసాయం మొక్కల వ్యాపార అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న క్రమంలో తరచుగా అప్పులు వాళ్లు ఇంటికి రావడం ఫోన్లు చేయడం తిరుగుతూ ఉండేది పది రోజుల కింద మొక్కల పనిమీద వెళుతున్నానని ఇంట్లో చెప్పి పది రోజులుగా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్లు చేసిన ఎత్తకపోవడంతో శుక్రవారం అతని కవులు చేస్తున్న వ్యవసాయ పొలంలో శవమై కనిపించాడు. గమనించిన స్థానికులు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. పక్కనే గడ్డి మందు కనిపించడంతో అప్పుల బాధ తట్టుకోలేక వ్యవసాయ మొక్కలు పూర్తిగా నాశనం ఆవడంతో మనస్థాపానికి గురై మృతి చెందాడని తెచ్చిన అప్పులు తనకు తెలియపరచలేదని మృతుని భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునీ ఎస్సై నాగరాజు దర్యాప్తు చేస్తున్నారు.

# ఫ్రీడో బ్రేకరి విజేతలు వీరే

## – విజేతలకు బహుమతులు అందజేసిన కల్లూరు డివిజనల్ అధికారి రాజేందర్ గౌడ్









**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 17 :**

పట్టణంలో ప్రముఖ ఫ్రీడో బేకరీలో 500 రూపాయలు తీసుకున్న ప్రతీ ఒక్కరికీ లక్కీ కూపని ఇవ్వడం జరిగింది పట్టణంలో లక్కీ కూపన్ తీయడం జరిగింది 4 బహుమతులు కూపన్స్ తీయడం జరిగింది ప్రధమ బహుమతిగా వాషింగ్ మిషన్ ద్వితీయ బహుమతిగా మిక్సీ జార్ తృతీయ బహుమతిగా స్మార్ట్ వాచ్ నాల్గవ బహుమతిగా 500 రూపాయలు పర్చేజ్ కూపన్ ఇవ్వడం జరిగింది.మొదటి విజేతగా V చైత్ర. కల్లూరు,2 వ విజేతగా నవ్య నారాయణపురం విలేజ్ ,3 వ బహుమతిగా ఆర్ వంశీ 4 వ బహుమతిగా రామ్ కుమార్ .ఈ కార్యక్రమానికి కల్లూరు డివిజన్ ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పసుమర్తి చందర్రావు యాసా శ్రీకాంత్ ఫ్రెడ్డో బేకరీ సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

## -గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షులు
## -కొణిదెన శ్రీనివాస్ కార్యదర్శి

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



జనవరి 17 ఖమ్మం నగరంటిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఎం.సతీష్ వ్యవహరించారు. ఈ ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షకులు టిఎన్జీవోస్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు మరియు ఖమ్మం జిల్లా టిఎన్జీవో అడహక్ కమిటీ కన్వీనర్ & టిఎన్జీవోస్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షించారు సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి తెలిపారు. ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయం లో టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నియమించ బడిన పరిశీలకులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ మరియు కస్తూరి వెంకట్ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గ నూతన కమిటీ నియామక పత్ర ఉత్తర్వులు ఖమ్మం జిల్లా నాయకత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు టిజేఏస్ చైర్మన్ మారం జగదీశ్వర్ & కార్యదర్శులు ఎస్.ఎం. హుస్సేయిని ముజీబ్ లు నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని అభినందించారు ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం పనిచేసి సమస్యల పరిష్కారంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారిగా వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శిలుగా తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీగా టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, ఎస్.కె. రహీమ్ ఖాన్, వాసాల శ్రీను బి, నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర రామయ్య గంగవరపు బాలకృష్ణ, జడ్, ఎస్.జైపాల్ విజయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి, వారి కార్యదర్శి ఎండి ఫన్యుద్దీన్ (ముక్రమ్) పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు





ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ యాదవ్, ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు వజయ్ పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ రవి కుమార్ పాల్గొని శుభకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సవాలతో నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యవర్గానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టి.జె.ఏ.సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి పి.ఆర్.టి.యు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నాగిరెడ్డి, ఎస్, విజయ్ ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జి.సూర్యప్రకాష్ రావు రెవిన్యూ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేష్, ఎంపీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామినేని భవాని, ఉల్లంగి పద్మ మొదలగువారు అభినందనలు తెలియజేశారు.

# సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

## -ఆన్లైన్ నమోదు ప్రక్రియ కూడ పూర్తి చేయాలి
## -ఖమ్మం ఆర్డీవో నరసింహారావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





సంక్షేమ పథకాల పై చేపట్టిన సర్వే ను సకాలంలో పూర్తి చేయాలని ఖమ్మం ఆర్డీవో జీ. నరసింహారావు ఆదేశించారు.మండలం లోని గువ్వలగూడెం, మోటాపురం, రాజేశ్వరపురం గ్రామాలలో జరుగుతున్న సర్వే ను శుక్రవారం పరిశీలించారు. ఇంటింటా తిరిగి సర్వే తీరు ను పరిశీలించారు.క్షేత్ర స్థాయిలో పొలాల వద్దకు వెళ్లారు.అగ్రికల్చర్,నాన్ అగ్రికల్చర్ పొలాలను పరిశీలించారు.వీటిని ఎలా నమోదు చేస్తున్నారని సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు.పలు గ్రామాలలో రేషన్ కార్డులు అర్హత ఉన్న వారికి కూడ గాలేదని పలుమార్లు దరఖాస్తులు చేసుకున్నామని ఆర్టీవో వద్ద సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే పూర్తిచేసిన అనంతరం వాటిని ఆన్లైన్లో నమోదు ప్రక్రియ కూడా శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. సర్వే అనంతరం గ్రామ సభలో నిర్వహించినట్లు తెలిపారు. సర్వేను యుద్ధం ప్రతిపాదికన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జే మాణిక్ రావు,ఎంపీడీవో ఎం ఎర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, మండల వ్యవసాయ అధికారి ఎం.రాధా,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధుసూదన్ రావు,బి.రవి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందజేసిన వైరా పోలీసులు

## -సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా ట్రాక్

**వైరాసూర్యమేజర్ న్యూస్:**




జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న నందిగామ మనోహర్ అనే వ్యక్తికి చెందిన సెల్ ఫోన్ పోగొట్టుకోవడంతో వైరా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.. దీంతో వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సి ఈ ఐ ఆర్ యాప్ సహాయంతో ట్రాక్ చేసి మూడు రోజులు వ్యవధిలోనే సెల్ ఫోను ఫిర్యాదుదారుడు నందిగామ మనోహర్ కు అందజేశారు.. హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జలీల్, కానిస్టేబుల్ మాతంగి విజయ్ లు సెల్ ఫోన్ ను తిరిగి ఫిర్యాదుదారునికి అందజేశారు.. పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను తిరిగి భద్రంగా అందించిన వైరా పోలీస్ అధికారులకు సిబ్బందికి నందిగామ మనోహర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. పోలీసుల పనితీరుపై వైరా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# సూర్య పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బానోత్ జంపన్న, గాజుల రమేష్




**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**




జనవరి 16 రఘునాథపాలెం మండలం చెరువు కొమ్ము తండా కాంగ్రెస్ నాయకులు బానోత్ జంపన్న, గణేశ్వరం కాంగ్రెస్ నాయకులు గాజుల రమేష్ లు నేటి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్ర మంలో జంపన్న రమేష్ లు మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజల సమస్యలను వెలికి వెలికితీయడంలో పత్రికలు పాత్ర ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువుకొమ్ము తండా గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు బానోత్ జంపన్న, లావుడియా ఈరన్న, భూక్య బాలాజీ, భూక్య సైదా, గు మంజిలాల్ నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# వేంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్‌గా రమేష్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ గా నేలకొండపల్లి కి చెందిన కనమర్లపూడి రమేష్ ను నియమించారు.అదే విధంగా పాలకవర్గ సభ్యులుగా మల్లయ్య, కోటేశ్వరీ,సత్యనారాయణ, రాంబాబు,పి.సత్యం లు శనివారం దేవాలయం లో ప్రమాణాస్వీకారం చేయనున్నారు.ఈ కార్యక్రమం కు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి తో పాటు. దేవాదాయ శాఖ అధికారులు హజరు కానున్నారు.కార్యక్రమం ను విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని చైర్మన్ రమేష్ కోరారు.

# వాసవి భవన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన

**-మాటూరి సుబ్రహ్మణ్యం**

**-అభినందనలు తెలిపిన పలువురు సంఘ నాయకులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండల కేంద్రంలోని వాసవి భవన్లో వాసవి బ వన్ కళ్యాణ మండపం ఎన్నిక కొరకు ఎన్నికల ఆఫీసర్స్ సమక్షంలో ఉదయం 10 గంటల నుండి 1:00 వరకు నామినేషన్ సేకరించడం జరిగింది. సింగిల్ నామినేషన్ వేసిన మాటూరి సుబ్రహ్మణ్యం ని ఏకగ్రీవంగా వాసవి భవన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగింది. ఎలక్షన్ ఆఫీసర్స్ ఏకగ్రీవంగా ఎన్నికైన సుబ్రహ్మణ్యం కు ఏకగ్రీవ తీర్మానం పత్రం అందించారు.ఏకగ్రీవంగా ఎన్నికైన సుబ్రహ్మణ్యం ను వాసవి భవన్ సర్వ సభ్యులు అందరూ అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... నాపై నమ్మకంతో అందించిన అధ్యక్ష పదవికి అందరి సహాయ సహ కారాలతో అనేక కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక కాలం ఉన్నంత వరకు నమ్మకంగా పనిచేస్తానని వెల్లడించారు. ఈ పదవి ఎన్నికలో ఆఫీసర్స్ గా గెల్లా జగన్ మోహన్ రావు,వంగవీటి నాగేశ్వరరావు,కొత్త రమేష్, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు అధ్యక్షతన అధ్యక్షుడు నామినేషన్లు స్వీకరించి ఎన్నిక చేయటం జరిగింది. కార్యక్రమంలో మాటూరి శేషగిరిరావు,చిరునోముల నాగేంద్ర ప్రసాద్ ,ఎర్ర నాగేశ్వరరావు,డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, రాయపూడి నాగేశ్వరరావు, వంగవీటి రవి,ఈగ.అనిల్ కుమార్, దోసపాటి అచ్యుతరామయ్య, రాయపూడి వెంకటేశ్వరరావు, భువనగిరి రామేశ్వరయ్య, తెల్లాకుల నాగేశ్వరరావు, దేవరశెట్టి వెంకటేశ్వరరావు, తెల్లాకుల వెంకటేశ్వరరావు, గల్లా వెంకటరమణ గుప్తా, దేవరశెట్టి లక్ష్మణరావు, అయ్యప్ప,శ్రీను, కనుమరులపూడి బద్రి నారాయణ, కనుమరులపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని అధ్యక్షుడిగా ఎన్నికైన మాటూరి సుబ్రహ్మణ్యం కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరిన

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**-మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం నగరం లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఆనందం వ్యక్తం చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గం సేవాదళ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా బీసీ సెల్ లో ఉపాధ్యక్షుడు బోయిన వేణు,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య చిన్న నాయక్,పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టికుండ్ల విజయ్,యువజన కాంగ్రెస్ నాయకులు సోమన బోయిన సాయి నవీన్, గట్టిగుండ్ల వెంకటేశ్వర్లు, గట్టిగుండ్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్ర ను విజయవంతం చేయండి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణంలో అనంతరం నుండి అమరవీరుల స్తూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది . 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశం లో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు . గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు . సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది . ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , పగడాల నరేందర్ , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ రెడ్డబోయిన వరలక్ష్మి , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , బాలిని భాస్కర్ రెడ్డి , కామని అనంతలక్ష్మి , స్వరూప రెడ్డి , ధనలక్ష్మి , జయ , పద్మ తదితరులు పాల్గొన్నారు .

# సాగు భూములకే రైతు భరోసా

**- జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలో సాగు చేయని, సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. మండలంలోని గట్టు సింగారం,పెరిక సింగారం గ్రామాలలోని శుక్రవారం రైతు భరోసా సర్వే పనులను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు భరోసాతో పాటు ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర సర్వే పనులను మండల అధికారులతో కలిసి పరిశీలించారు. పట్టా భూమి ఉండి, సాగుకు యోగ్యం కానీ రాళ్ళు, రప్పలు ఉన్న, వివిధ పథకాల కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న రియల్ ఎస్టేట్ తదితర భూములను రెవిన్యూ శాఖ ద్వారా సర్వే చేపట్టి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం వరకు కొనసాగు తుందని ఆయన తెలిపారు. సర్వే అయిపోయిన తర్వాత సోమ, మంగళవారాలలో గ్రామసభలు జరుగుతాయని తెలియజేశారు. అనంతరం గ్రామంలోని వరి,మిర్చి పంటలను సందర్శించి వరిలో అక్కడక్కడ ఆకు చుట్టు పురుగును గమనించడం జరిగిందని దాని నివారణకు క్లోరోపైరిఫాస్, ఎసిఫేట్, లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ వంటి పురుగుమందులను పిచికారి ఉధృతని అరికట్టువచ్చన్నారు. కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు భూక్యా సరిత, తహసిల్దార్ ధ్యానపల్లి కరుణ శ్రీ, మండల వ్యవసాయాధికారి రామడుగు వాణి, ఏవోలు వంశీకృష్ణ, రవితేజ, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

# బ్యాంకు భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో సమీక్ష: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బ్యాంక్ భద్రతా ఏర్పాట్లపై బ్యాంకు అధికారులతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమన్వయ సమీక్ష నిర్వహించారు.కర్ణాటకలోని బీదర్ నగరం శివాజీ చౌక్ లోని బ్యాంక్ నుండి ఏటీఎం కేంద్రంలో పెట్టేందుకు నగదు పెట్టె తీసుకొని బ్యాంకు బయట వున్న ఏటీఎం వ్యాన్ వద్దకు తీసుకొస్తున్న సిబ్బందిపై కాల్పులు జరిపిన ఇద్దరు దుండగులు ఏటీఎం వ్యాన్ లో ఉన్నసొమ్మును చేజిక్కించుకుని ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పారిపోయిన ఘటన నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో నగదు రవాణా సమయంలో తీసుకుంటున్న భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించారు. అన్ని బ్యాంకుల వద్ద రాత్రిపూట పోలీసు పెట్రోలింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఆదేశించిమని తెలిపారు. ప్రధానంగా బ్యాంకుల్లో ఏదైనా భారీ లావాదేవీలు జరిగినప్పుడు సంబంధిత శాఖకు చెందిన బ్యాంక్ మేనేజర్ అభ్యర్థన మేరకు ఆ రోజు పోలీసు పెట్రోలింగ్ బ్యాంకుల వద్ద ఉండేలా చర్యలు తీసుకునేలా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశామని అన్నారు. బ్యాంకుకు ఏదైనా ముప్పు లేదా పోలీసుల నుండి ఏదైనా సహాయం కావాలని, సంబంధిత బ్రాంచ్ మేనేజర్ అభ్యర్థించినప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా స్థానిక పోలీసులు సహాయం అందిస్తారని అన్నారు. ముఖ్యంగా భద్రతా ప్రయోజనం కోసం బ్యాంక్ పేరుతో తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్లు సూచించారు. బ్యాంకు సమీప ఇళ్లలో ఎవరు నివసిస్తున్నారో సెక్యూరిటీ చెక్ చేయాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.